లలిత కోకిల
అగరువత్తులు
వాడండి
— ఎల్లప్పుడు వాడుటకు అనువైనవని పేరుగాంచినవి
ఎం. కె. సుబ్బయ్యశెట్టి & సన్స్,
బెంగుళూరు 2.

Regd. No M. 1118

సంపుటం 45 సంచిక 121

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

సోమవారం 31-7-1961 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు

ఇంగ్లీషు (ENGLISH) ధర రు. 3.
LIFCO, Madras
Appah Bldgs Ma
Vijayawada & Br
thams'
320034

రష్యాలో ప్రతివ్యక్తికీ శక్తికొలది పని, అవసరంకొలది ప్రతిఫలం

కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికి ఇరవైసంవత్సరాల పథకం

1980 నాటికి పన్నులు పూర్తిగా రద్దు: ఆహారం, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు ఉచితం

మాస్కో, జులై 30:

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 1980 నాటికి ప్రజలలో కొన్ని వరాలకు ఉచితంగా ఆహారం, విద్యుచ్ఛక్తి, విద్య, వైద్యం, రవాణా సదుపాయాలు ఉచితంగా లభింపచేయగల 20 ఏళ్ళ కార్యక్రమాన్ని నేడు ప్రకటించింది. ఈ 20 ఏళ్లు పూర్తయ్యే సరికి, ప్రతి ఒక్కరికి శక్తినిబట్టి పని, అవసరాన్నిబట్టి ప్రతిఫలం లభింపచేయాలని ఈ కార్యక్రమం లక్ష్యం.

సోవియట్ రష్యాలోని పత్రికలన్నింటిలోను నేటి పత్రికలలో ప్రకటించబడిన ఈ ప్రణాళికను అక్టోబర్ లో జరుగబోయే 22 వ పార్టి మహాసభలో సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ ప్రవేశపెట్టుతారు.

మహాసభ ఆమోదం పొందగానే ఈ పథకం ప్రపంచప్రజల కమ్యూనిస్టులకు "బైబిల్" కాగలదు.

కమ్యూనిస్టు సమాజ నిర్మాణ పథకంగా అభివర్ణించబడిన ఈ కార్యక్రమంలో ఇంకా ఇలా వుంది: సోషలిజమూ, శాంతీ అవిభాజ్యమైనవి. సామ్రాజ్యవాదులదురాక్రమణపథంలో శాంతియుత సహజీవనం పెద్ద ప్రతిబంధకం కాగలదు.

"ప్రతి ఒక్కరూ తమ శక్తికొలది పని చెయ్యాలి; ప్రతి ఒక్కరికీ వారి వారి అవసరాలు నెరవేర్చాలి" అనే లక్ష్యం గల కమ్యూనిస్టు సమాజం స్థాపించడం కమ్యూనిస్టు పార్టీయొక్క పరమలక్ష్యమై వున్నది.

ఇంతవరకు "ప్రతి ఒక్కరూ తమ శక్తికొలది పని చెయ్యాలి; ప్రతిఒక్కరికీ ప్రతిఫలం వారి వారి పనిబట్టి వుంటుంది" అనేది పార్టీ కార్యక్రమ లక్ష్యమై వున్నది.

"సంఘ జీవనంలో అసమానత్వాన్ని అన్ని రకాల నిరంకుశత్వాన్ని, దోపిడీని నిర్మూలించే చిరకాల కార్యక్రమాన్ని కమ్యూనిజం విజయవంతంగా అమలుపరుస్తూ వున్నది.

"ప్రపంచమంతటా కార్మిక స్వాతంత్ర్యాన్ని, సమానత్వాన్ని, సమస్తదేశాల సుఖ సౌభాగ్యాలను సాధించనున్నది.

"విప్లవాత్మకమైన పద్ధతిలో సమాజంలో మార్పులు సాధించడంలో మార్క్సిజమ్ - లెనినిజం శక్తివంతమైన సిద్ధాంతమైనది

"సోవియట్ రష్యాలో సోషలిజం పూర్తిగా విజయవంతమైనది.

"హంగేరీ, పోలండ్ లలో చెలరేగిన సోషలిస్టు-విప్లవం ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి దోహదమిచ్చింది.

"సామ్యవాద ప్రపంచవ్యాప్తి పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ రానురాను కురచపడిపోయున్నది.

"ప్రతిచోటా పెట్టుబడిదారీ వ్యవస్థను సోషలిజం త్రోసివేయడం అనివార్యం.

"పార్టీ కొత్త కార్యపథకం మొదటి విభాగం ప్రథమాధ్యాయంలో పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీగాథలో తొలి అధ్యాయంగా వర్ణించబడింది.

"సోవియట్ విప్లవచరిత్రను సింహావలోకనంచేసి, రష్యాలో సోషలిజం విజయభేరి మ్రోగించిన రీతిని వర్ణించి ఈ అనుభవాలబట్టి సోషలిస్టు విప్లవం ద్వారాను, కార్మికవిజయం ద్వారాను సోషలిజం లక్ష్యంచేయగలమని నిరూపితమైనది."

ఉచితంగా విద్యుచ్ఛక్తి, నీరు: పన్నుల రద్దు

1980 నాటికి సోవియట్ ప్రజలు 20 కోట్ల మందికి ఉచితంగా విద్యుచ్ఛక్తి, గ్యాసు, ఇతర అవసరాలు సదుపాయాలు, ఆహారంకూడా సమకూర్చుగలమని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కొత్త కార్యప్రణాళిక వెల్లడించింది.

ప్రస్తుతపు 20 సంవత్సరాల ప్రణాళిక పూర్తికాగానే "అందరికీ శక్తికొలది పని, అవసరాలబట్టి ఆదాయం" అనే లక్ష్యం ప్రాతిపదికగా సంపదకి ప్రాతిపదికలు నిర్మాణమౌతవని విశదపరచింది.

ఈ 20 ఏళ్ళకాలంలోను పన్నులు రద్దుచెయ్యబడుతవని, పిల్లల ధరలు తగ్గించబడుతవని, విద్య, వైద్య సదుపాయాలు, శిశుసంక్షేమం ఉచితంగా కల్పింపబడుతవని ప్రణాళిక పేర్కొన్నది.

1970-1980 మధ్య ఇళ్లకు అద్దెలు రద్దుచెయ్యడం, ఉచితరవాణా సదుపాయాలు కలుగజేయడం కూడా ధ్యేయమన్నది.

ఇంకా యిలా పేర్కొన్నవి:

1970-80 మధ్య స్కూలు పిల్లలకు ఉచితవిద్య, ఉచిత దుస్తులు, ఇతర అవసరాలుకూడా ఉచితంగా కల్పించగలముకాగా పర్సిరి, కిండెర్ గార్టెన్, మధ్యాహ్న భోజన సదుపాయాలు ఉచితంగా సమకూర్చగలము.

విదేశాంగ విధానం; అమెరికాపై విమర్శ

"ఇక రష్యా విదేశాంగ విధానం సంగతి, అంతర్జాతీయ ప్రత్యేక శక్తులను అమెరికా పెట్టనికోటలా నిలచివుంది.

"పెట్టుబడిదారీ రాజ్యాలలో కెల్ల శక్తివంతమైన అమెరికా ఉచ్చదశదాటిపోయింది. ఇప్పుడుదానికి సంధ్యాసమయ మానన్నదైనది.

"బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ, జపాన్ వంటి ఇంపీరియలిస్టు రాజ్యాలుకూడా తమ పూర్వాధిక్యతను పోగొట్టుకొన్నవి.

"ప్రతిచోటా పెట్టుబడిదారీ వ్యవస్థను సోషలిజం త్రోసివేయడం అనివార్యది కాగలదు."

రష్యా కమ్యూనిస్టు పార్టీ పాలకవర్గం

ప్రతి ఎన్నికలోనూ ¼ వంతు కొత్త ఎన్నిక

మాస్కో, జులై 30: సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నూతన కార్యక్రమం పార్టీ పాలకవర్గానికి జరిగే ప్రతి ఎన్నికలోను వారుకులలో కొంతమంది విధిగా విరమించాలని ప్రతిపాదిస్తున్నది.

కేంద్రకమిటీ, అధ్యక్షమండలికు జరిగే ప్రతి ఎన్నికలోనూ నాల్గవవంతును తక్కువ కాకుండా నూతన వ్యక్తులను ఎన్నుకోవాలని ఈ కార్యక్రమం ప్రతిపాదించింది.

అధ్యక్షమండలి సభ్యులు మూడు పర్యాయాలకన్నా ఎక్కువసార్లు ఎన్నికకాకూడదు సాధారణంగా నాల్గు సంవత్సరాల కొకపారి ఎన్నికలు జరుగుతాయి.

అయితే పరిపాలనలో ప్రత్యేక శక్తి సామర్థ్యాలు, తదితర విధాలైన ప్రతిభ కలవారు మాత్రం ఆ తరువాత కూడా ఎన్నిక కావచ్చు. కాని వారు రహస్య ఓటింగులో నాలుగింట మూడు వంతుల ఓట్లు సంపాయించుకోవలసి ఉంటుంది.

వచ్చే ఐదేళ్లలో ఆంధ్ర జనాభా 420 లక్షలు

హైదరాబాద్, జులై 30: మూడవ పంచవర్ష ప్రణాళిక అంతానికి ఆంధ్రప్రదేశ్ జనాభా 4 కోట్ల 20 లక్షలు వుంటుందని రాష్ట్రప్రభుత్వము అంచనా వేస్తున్నది.

తృతీయ ఆర్థికసంఘానికి సమర్పించిన నివేదికలో 1961 జనాభా లెక్కల ప్రకారమురాష్ట్రజనాభా 3,59,77,999 వున్నట్లు తేలిందనీ ఈసంఖ్య 1965-66 నాటికి 420 లక్షలకు పెరగవచ్చునని ఊహిస్తున్నామని తెలియజేశారు.

కాంగ్రెస్ మహాసభ

ఖర్చు తగ్గించాలి

ఆహ్వాన సంఘ సమావేశంలో అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి సూచన

పాట్నా, జులై 29: అఖిల భారత కాంగ్రెస్ సంఘ 67 వ మహాసభను పాట్నాలో కొత్త సంవత్సరం జనవరి 4 వ తేదీ నుండి 7 వ తేదీ వరకూ జరపాలని తాము కాంగ్రెస్ కార్యవర్గానికి సూచించనున్నట్లు అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డి నేడు వెల్లడించారు.

1962 ఎన్నికల సంవత్సరం కావటంవల్ల మహాసభ వాలంటీర్ల కోసం జిల్లా కేంద్రాలలో జరగటం వాంఛనీయమని శ్రీ సంజీవరెడ్డి నేడక్కడ జరిగిన ఆహ్వానసంఘ సమావేశంలో అన్నారు.

ప్రతి సంవత్సరమూ కాంగ్రెస్ మహాసభకు వారాల వ్యయమవుతున్నదనీ, యీ ఖర్చు పీలైనంత తగ్గించటానికి ప్రయత్నించాలని అంటూ శ్రీ రెడ్డి 'వాలంటీర్ల భోజనానికి మనం 20 లక్షల రూపాయలు ఖర్చు చేయలేము' అని అన్నారు.

మహాసభ ఖర్చును ఒక పరిధిలోనే నిర్ణయించి అంతకు మించకుండా చూడాలని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాల మంత్రులకూ ముఖ్యమంత్రులకు ప్రత్యేక నివాస సౌకర్యాలు అనవసరమనీ ఒక కుటుంబ సభ్యులవలె వారు కూడ ప్రతినిధులతో పాటు కలసి బస చేయాలనీ శ్రీ సంజీవ రెడ్డి అభిప్రాయపడ్డారు.

ఆహ్వాన సంఘంవారు 5 వేలమంది ప్రతినిధులకు వసతి భోజన సౌకర్యాలు కలిగించటానికి ఏర్పాట్లు చేస్తున్నామనీ, ఎన్నికల సంవత్సరం కావటంవల్ల కొద్దిమంది ప్రతినిధులు మహాసభకు కుదరకపోవచ్చునని తాము భావిస్తున్నామనీ అంతకంటే మించి ఖర్చు తగ్గించటం సాధ్యపడుతుందనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

మహాసభ వ్యయం తగ్గించటానికి నన్ని ప్రయత్నాలు చేయాలని వారు ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద ఝా కూడా అభిప్రాయపడ్డారు. సమావేశానికి బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. క్యూ. అన్సారీ అధ్యక్షత వహించారు.

జర్నలిజం, అడ్వర్టైయిజింగ్, ప్రింటింగ్ మొదలగువి పరిశ్రమల పోషణకు భారతీయ విద్యార్థులకు వారు ఏర్పాటుచేసిన కళాశాలకు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఈనెల 15 న ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కె. ఎం. మున్షీ అధ్యక్షత వహించారు. వక్తలలో ప్రసిద్ధ అమెరికన్ జర్నలిస్టు రచయిత శ్రీ లూయీ ఫిషర్ ఉన్నారు.

బిజెర్టాపై తీర్మానమేదీ లేకుండా భద్రతామండలి సభ వాయిదా

ఆసియా ఆఫ్రికావర్గాల ప్రతిపాదన త్రోసివేత: సమితి సమావేశంకోసం లైబీరియా ఆలోచన

ఐక్యరాజ్యసమితి (న్యూయార్కు), జులై 30:

బిజెర్టా వివాదంపై క్రితం వారం భద్రతామండలి ఆమోదించిన తీర్మానాన్ని అమలుపరచడానికై ప్రతిపాదించిన తీర్మానాలలో దేనిని మండలి ఆమోదించలేదు. మండలి సమావేశం తేసి నిర్ణయం లేకుండా వాయిదా పడింది.

బిజెర్టా వివాదంపై చర్చకు ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ ప్రత్యేక సమావేశాన్ని కోరదలచినట్లు లైబీరియా ప్రతినిధి ప్రకటించారు.

జులై 22-వ తేదీ తీర్మానాన్ని ఫ్రాన్సు అమలుపరచాలని, బిజెర్టానించి తన దళాలను తరలించడంకరించి ఫ్రాన్సు సంప్రతింపులకు ఉపక్రమించాలని కోరుతున్న ఆసియా, ఆఫ్రికారాజ్యాల తీర్మానాలు రెండింటికి వీరినాలుగు వోట్లమాత్రం లభించినవి. ఎవ్వరూ వ్యతిరేకించలేదు ఆరుగురు ఓటింగులో పాల్గొనలేదు

అయితే మండలిలో ఒకతీర్మానం ఆమోదముద్ర పొందాలీటంటే కనీసం ఏడు అనుకూలపు ఓటులు అవసరమైవున్నవి.

టునీసియా సార్వభౌమత్వాన్ని గౌరవించాలని కోరుతూ, 22-వ తేదీ తీర్మానంపట్ల ఆందోళన వ్యక్తపరుస్తూ టర్కీ ప్రతిపాదించిన తీర్మానానికి అరు అనుకూలపువోట్లు లభించిన వి. ఎవ్వరూ వ్యతిరేకించలేదు. నలుగురు వోటింగ్ లో పాల్గొనలేదు.

సోవియెట్ ప్రతినిధి అభ్యంతరాలు చెప్పిన కారణంగా టర్కీ తన తీర్మానంలోని ఫ్రాన్సు, టునీసియాల సంప్రతింపుల భాగాన్ని ఉపసంహరించుకొన్నది.

సోవియెట్ సవరణలు

జూలై 22-వ తేదీ తీర్మానాన్ని ఒక్క ఫ్రాన్సే అమలుపరచలేదని, ఫ్రాన్సు ఆ తీర్మానాన్ని తు. చ. తప్పకుండా పాటించాలని సోవియెట్ రష్యా టర్కీ తీర్మానానికి రెండు సవరణలు ప్రతిపాదించింది. ఇవికూడా ఆమోదం పొందలేదు. వీటికి అనుకూలంగా నాలుగు వోట్లురాగా, ఆరుగురు వోటింగ్ లో పాల్గొనలేదు.

ఏ వోటింగ్ లోనూ ఫ్రాన్సుపాల్గొనలేదు.

మూడు తీర్మానాలు త్రోసివేయబడినమీదట లైబీరియా ప్రతినిధి శ్రీ వాఫాన్ రార్నెస్ మాట్లాడుతూ బిజెర్టా పరిస్థితి ఇంకా తీవ్రంగా వున్నందున సమితి సర్వప్రతినిధి సభ ప్రత్యేక సమావేశాన్ని తాను కోరబోతున్నానన్నారు.

సమితి సభ్యులు 70 మంది సమ్మతిస్తే సమితి ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

ఫ్రెంచి ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఆర్మండ్ బెర్గ్ మండలి చర్చలకు నిన్న హాజరైనారు. పెన్నో సభలో పాల్గొనేందుకు ఆయన నిరాకరించిన విషయం పాత్రికులకు విదితమే. నిన్న ఉదయం సమావేశం ప్రారంభం కావడానికి చాలా నిమిషాలు ముందే ఆయన సభకు వచ్చారు.

ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ స్వయముగా చేసిన ఆదేశంవల్ల శ్రీ బెర్గ్ తన వైఖరి మార్చుకొన్నట్లు పారిస్ లోని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

సమితిలో అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అడ్లాయ్ స్టీవన్సన్ తో జనరల్ డిగాల్ సంభాషించిన మీదటను, ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ మారిస్ కోవేడిమర్విల్లి నుంచి శ్రీ బెర్గ్ కు పై ఆదేశం వెళ్ళినట్లు పారిస్ నుంచి రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నారు.

తీర్మానాల వివరం

భద్రతామండలి నిన్న సమావేశమైనప్పటికి మూడు మునాయిదా తీర్మానాలు పరిశీలనకు సిద్ధంగా వున్నవి. వాటిలో రెండింటిని మూడు ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు, మూడవదానికి టర్కీ ప్రతిపాదించినవి.

బిజెర్టాలో పోరు విరమించాలని ఫ్రెంచి, టునీసియన్ దళాలు పూర్వపు స్థానాలకు తిరిగి పోవాలని వారంరోజుల క్రితం మండలి చేసిన తీర్మానాన్ని ఫ్రాన్సు పాటించాలని కోరుతూ సంయుక్త అరబ్ రిపబ్లిక్, లైబీరియా, శ్రీలంకలు సంయుక్తంగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించి వున్నవి.

ఫ్రాన్సు ఇంతవరకు ఆ తీర్మానాన్ని పాటించనందుకు, టునీసియాలో పరిస్థితి యింకా ప్రపంచ శాంతికి ప్రమాదభరితంగా వున్నందుకు ఆ తీర్మానం తీవ్రాందోళన ప్రకటించింది కూడా.

ఈ మూడుం జ్యాలే మరొకి ముసాయిదా తీర్మానాన్ని కూడా ప్రతిపాదించినవి.

టునీసియాలో ఫ్రెంచి దళాలు వుండడం సంఘర్షణకు దారి తీయగలదని, ప్రపంచశాంతికి చేటు తేగలదని ఈ తీర్మానం విశద పరిచింది.

పరిస్థితిని వేవలు తగలించి వేయడం సరికాని టునీసియాతో ఫ్రాన్సుచంటనే సంప్రతింపులకు ఉపక్రమించదగునని కూడా ఆ తీర్మానం కోరింది.

ఈ రెండవ తీర్మానం పొలినది ఒకటి వారం క్రితం ప్రతిపాదించబడగా మండలి త్రోసిపుచ్చింది. అందుచేత ఈసారి ఇది ఆమోదముద్ర పొందే అవకాశం తక్కువ అని పరిశీలకులు ముందే చెప్పారు.

యుద్ధ విరమణకు, సైన్యాల నిర్వహణకు సంబంధించిన మండలి తీర్మానాన్ని వెంటనే అమలు పరచాలని, బెజెర్టాపై టునీసియా సార్వభౌమాధిపత్యం నొక్కిస్తూ వివాద శాంతియుత పరిష్కారానికి త్వరలో సంప్రతింపులు ప్రారంభించాలని ఈ తీర్మానంకోరింది.

సింగరేణిగనులకు ప్రపంచబ్యాంకుఅప్పు

రాష్ట్రప్రభుత్వ ప్రయత్నం

హైదరాబాద్, జులై 29: రేపు ప్రపంచబ్యాంకు ప్రతినిధులను కలుసుకున్నప్పుడు సింగరేణి కాలరీల అభివృద్ధికి, రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి, రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి వారేమైనా సహకారము చేయగలరేమో తెలుసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

గవర్నరు ప్రసంగముపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రిపై విషయం తెలియజేశారు.

కువైట్ స్వాతంత్ర్య రక్షణకి ప్రత్యేక 'అరబ్బీ సేన' ఏర్పాటు

టునీసియా సౌదీ మొరాకో నిర్ణయం

కైరో, జులై 30:

కువైట్ స్వాతంత్ర్యాన్ని కాపాడటానికీ, ఇప్పుడు అక్కడ వున్న బ్రిటిష్ సైన్యం నిష్క్రమించే వీలుకలిగించటానికీ తమ తమ సేనలను పంపి, వాటిని ఒక 'అరబ్బీ సేన'గా వ్యవస్థీకరించేందుకు టునీసియా, మొరాకో, సౌదీఅరేబియా సమ్మతించాయి.

అరబ్బులీగు ఉప ప్రధాన కార్యదర్శి సయ్యద్ నఫాల్ ఈసంగతిని పత్రికా సియా వార్తాసంస్థకు నిన్న తెలియజేశారు.

ఈ 'అరబ్బీ సేన' ఆగస్టు నెల మధ్యలో బ్రిటిష్ సేన నిష్క్రమణకు వీలు కలిగిస్తుందనీ సమితి సర్వప్రతినిధి సమావేశం సెప్టెంబరు 15. న ప్రారంభం అవటానికి ముందే కువైట్ రక్షణ బాధ్యతలను పూర్తిగా తన చేతుల్లోకి తీసుకోగలుతుందనీ ఆయన అన్నారు.

ఈమూడు రాజ్యాల ప్రతినిధులూ, అరబ్బులీగు కార్యదర్శి గడచిన కొలది రోజులలో జరిపిన సంప్రతింపుల ఫలితంగా ఈ అరబ్బీ సేన ఏర్పాటు అవుతోంది.

ఢిల్లీకి నెహ్రూ రాక

న్యూఢిల్లీ, జులై 29: బెంగుళూరు, పూనాలను దర్శించి ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడికి తిరిగి వచ్చారు.

తాచుపాముతో ప్రధానోపాధ్యాయుని పోరాటం

బళ్లారి, జులై 29. ఇటివల పొంగుతున్న వరదానదిని దాటుతుండిన ఒక గ్రామపాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్రాచుపాముతో పోరాడిన ఉదంతం తెలియవచ్చింది.

ధార్వార్ జిల్లా, హంగల్ తాలూకాలోని బియత్నాల్ పాఠశాల హెడ్మాస్టర్ స్కూల్ రికార్డులను నెత్తిన పెట్టుకొని నదిని దాటుతున్నాడు. వరద నీళ్లతో కొట్టుకవచ్చిన ఒక త్రాచుపాముకూడా నదినిదాటుతోంది.

దిక్కుతోచక పాము నీళ్లలో హెడ్మాస్టర్ నడుంకు చుట్టుకొని, పైకిపాకి ఆయన నెత్తిన వున్న రికార్డులపైకి ఎగురుకుంది.

హెడ్మాస్టరుకు వళ్లు జలదరించింది. అయినా ధైర్యం తెచ్చుకుని టక్కీమని పాము తలనుగట్టిగా పట్టుకుని చుట్టుకున్న పామును విడిపించుకున్నారు. తిరువాత బలంకొద్దీ పామును నీళ్లలోకి విసిరివేసినది అవలీలగట్టు చేరుకున్నాగు.

కృష్ణా వరదవల్ల కల్గిన నష్టం

శాసనసభలో రంగారెడ్డి వివరణ

హైదరాబాద్, జులై 29: విజయవాడలో కృష్ణానదితీరం వెంబడి పల్లపు ప్రదేశాలలో వుంటున్న ఏడువేలమందికి పైగా జనమును ఇటివల వరదలకు ఖాళీ చేయించవలసి వచ్చినట్టు ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడు శాసనసభకు తెలియజేశారు.

వరదపరిస్థితిగురించి వివరాలుకోరుతూ స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు ఆడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వరదతీసిన తరువాతగాని ఇళ్ళకు, పొలాలకు ఎంత నష్టము సంభవించిందీ తెలదని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

కృష్ణా జిల్లాలోని మూడు తాలూకాలు, విజయవాడ పట్టణంలోని పల్లపు ప్రాంతాలు, గుంటూరు జిల్లాలో ఒక తాలూకా వరద దెబ్బతిన్నట్టు, గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాలో 582 యకరాలలో పైర్లు దెబ్బతిన్నట్టు ఆయన చెప్పారు.

హెచ్చరికను పాటించకుండా నదిదాటుటకు ప్రయత్నించి ఒక వ్యక్తి మునిగిపోవటం తప్ప ప్రాణనష్టం సంభవించినట్టు తెలియలేదని అన్నారు.

"కృష్ణకు వరద రావచ్చని మొదటి జులై 18 న పూనాకుండి హెచ్చరికము అందింది. వెంటనే అధికారులు నదీ తీరము నంబడివున్న కట్టల భద్రతకు చర్యలు తీసుకున్నాగ. కృష్ణా నదికి జులై 17 న, జులై 25 న రెండుసార్లు వరదవచ్చింది. వరదతగిలిన ప్రాంతాలలోని జనాన్ని సురక్షిత ప్రాంతాలకు చేరి వారికి ప్రభుత్వము భద్రపరచిన ప్రజా విరాళాలలో ఉచిత భోజనము దుస్తులు సరఫరా చేయబడినది. సహాయ చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వబడినవి.

తుంగభద్ర, హంద్రీ నదీ వరదలవల్ల కర్నూలులోని పల్లపు ప్రాంతాలు దెబ్బతిన్నాయి" అని ఉపముఖ్యమంత్రి చెప్పగా.

అంతకుపూర్వము ప్రతిపాదనపై మాట్లాడుతూ కృష్ణాజిల్లా మూడుతాలూకాలలోను గుంటూరుజిల్లా ఒక తాలూకాలోను వరదలకు 35 గ్రామాలకు పైగా దెబ్బతిన్నాయనీ ఈ ప్రాంతాలలో లక్షల రూపాయల విలువగల పైర్లు నష్టమై, వేలకొలది ప్రజలు నిరాశ్రయులైనారని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు చెప్పారు. తిక్కావీ అప్పులు, అప్పు వాయిదాల వసూలును వరద దెబ్బతిన్న ప్రాంతాలలో 1962 మార్చివరకు వాయిదా వేయాలని కోరారు. పల్లపు ప్రాంతములలో వుండే వారి మెరకప్రదేశాలలో గృహనిర్మాణ పథకము అమలుకు పూనుకోవాలని సూచించారు

మద్రాసు, జులై 30: కోయిలాడి వద్ద కోలేరూన్ నదిగట్టుకు పడివుండిన పెద్దగండిని రాత్రి 1-30 కి పూర్తిగా బూడ్చారని తిరుచి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు తెలియజేశారు.

ఆగస్టు 1న గుంటూరు జిల్లాలో మరో పదిరూట్లు జాతీయీకరణ

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29: 1961 ఆగస్టు 1 వ తేదీనుండి గుంటూరు జిల్లాలోని పదిబస్సురూట్లతో జాతీయీకరణ అమలు జరుపటానికి ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ నిర్ణయించింది. ఆనాటి నుండీ ఈ క్రింది పదిరూట్ల లోనూ రోడ్డు రవాణాసంస్థ కొత్త బస్సులు నడుస్తాయి. (1) గుంటూరు, బోధనం, (2) గుంటూరునుండి సరజాల మీదుగా హిల్ కాలనీ, (3) గుంటూరు నరసరావుపేట (4) నరసరావుపేట-పత్తేపల్లి (5) నరసరావుపేట నుండి వెలిదుర్తి మాచర్ల మీదుగా మండడి (6) నరసరావుపేటనుండి సరజాల మీదుగా మాచర్ల (7) నరసరావుపేట నుండి సరజాల మాచర్ల మండడిమీదుగా హిల్ కాలని (8) నరసరావుపేట నుండి కొండెపూడి, మాచెర్ల నాగార్జున కొండమీదుగా నాగార్జున సాగర్ (9) నరసరావుపేట నుండి సరజాల తుమ్మూరి కొండెమీదుగా మాచర్ల (10) నరసరావుపేటనుండి కొండెపూడి, మాచర్ల మీదుగా హిల్ కాలనీ. ఈ రూట్లపై నడుపటానికి ప్రథమంగా 35 బస్సులను ప్రవేశపెడుతారు. గుంటూరు డిపోలో 13 బస్సులు చేరుతాయి. నరసరావుపేట డిపోలో 22 బస్సులు ఉంటాయి. ఈ బస్సులు బయలుదేరే వేళల వివరాలను ముద్రించి ప్రయాణీకులకు ఉచితంగా పంచిపెడుతారు.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది
Camel BRAND EUCALYPTUS OIL I.P.
S.J.R.&Co.

...మరణము అమ్మకము

నెం. 12 తేదీ 1961 ఇవ సాయంత్రం ... వ్యవహారములో కొప్పు పరివారముల ... ధాన్యములు, మరిసామానులు, ... ఆనుపత్తెలు, పలింగు పంకాలు మొదలగువానితో గూడిన కిరాణాకొట్టు నెం. 2-సి, అచారప్పనీతి, మద్రాసు-1 నందు 5-8-61 ఉ॥ 11 గం॥కు రైట్ & కంపెనీ (హోల్డర్లు & ప్రభుత్వ అధికారులు, మద్రాసు-3) బహిరంగ వేలము వేయబడును. 4-8-61 ఉ॥ 11 నుండి సా॥ 4 మధ్య వచ్చి తనిఖీ చేసికొనవచ్చును.

పొద్దుటూరు మునిసిపాలిటీ

ప్రొద్దుటూరు పురపాలక సంఘము వారికి చెందిన ముసాఫరు బంగళాపనుకనున్న ఖాళీస్థలములు 16-8-1961వ తేదీన సాయంత్రము 4 గంటలకు మునిసిపల్ ఆఫీసువద్ద బహిరంగ వేలము చేయబడును. వేలపు షరతులు మొదలగునవి రూపాయలు 15 నయా పైసలుగల కాపీ పంపించి మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును. యమ్.ఎస్. చెన్నారెడ్డి, బి.ఎ. మునిసిపల్ కమిషనరు.

ప్రొద్దుటూరు, తేది 25-7-1961.

టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు ఈ దిగువ నుదహరించిన వాటికి (తూర్పు గోదావరిజిల్లా, రాజోలు తాలూకా, తాటిపాక పంచాయితీ ఆఫీసుకు వేరువేరుగా సప్లయి చేయుటకుగాను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే 16-8-61 వ తేదీ బుధవారం సాయంత్రం 3 గంటలవరకు పంచాయితీ ఆఫీసువద్ద తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును. వివరములు పంచాయితీ ఆఫీసునుండి పొందవచ్చును.

1. పల్లెజీ వాటగు స్క్వాడ్ 50 గాలన్లు కెపాసిటీ కలది—ఫిరావత్తు వెల్లించువలసిన సొమ్ము రు. 50/-
2. (a) షెరీ వుడ్ బర్నర్స్ నెం. 2 యింగ్లీషు మేడ్ గాల్వనైజు జింకు షీటు, కాలర్ మేడ్, ఆయిల్ టాంకు కంప్లీట్ విత్ మేడ్, (b) 12" × 10" గాల్వనైజు జింకు షీటు లాంట్రిన్సు నూ కేడ్ విత్ ఐరన్ ఫ్రేమ్సు.
(c) పిగెల్ చిమ్నీస్ నెం. 2 సైజు.
(d) సేక్ వుడ్ 10' పొడవు 9" డయామీటరుగల కలప. 20 No's ధర పత్రు వెల్లించవలసిన సొమ్ము 2ఎ నుండి 2డి వరకు రు. 25/-
3. (a) బార్బర్డు వైరు 1000 గజాలు (b) సన్నటి గీత చుట్టలు 1 మణుగు. 3ఎ, 3బి లకు ధర పత్రు రు. 15/-

(సం) తె. నాగేశ్వరశర్మ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. తాడేపాక.

కొటేషన్లు

జిల్లా పరిషత్తు ఎక్సిక్యూటివు ఇంజనీరుగారిచే ఈ క్రింద కనపరచిన సామానులకు రేట్లు (Quotations) 7-8-1961 తేదీన 4 గంటలకు తీసుకొనబడును. సామానులు వున్నవారు వారి రేట్లను పై తేదీకి వ్రాసి పంపవలయును.

నెం.	సామానుల వివరము	కావలసిన మొత్తం
(1)	బి. హెచ్. పి. సింగిల్ యాక్టింగు ఆయిల్ యింజను (క్లోర్కు లేక రస్టన్) ఒక పథము నిముషమునకు 62.5 గ్యాలనుల చరఫరా ప్రకారము 300 అడుగుల ఎత్తులోవున్న హెడ్ నుంచి నీటిని తీయుట...	1 నెంబరు
(2)	2" వ్యాసము కలిగి ఫుట్ వాలువు ఫ్లాంజి ...	1 నెంబరు
(3)	సక్షన్ పైపు గాల్వనైజుడు ఇనుము కలిగి 3" వ్యాసము కలిగి యుండవలయును. ...	30 అడుగులు
(4)	3" వ్యాసము కలిగి రిఫిలక్స్ వాల్వు సక్షన్ ...	1 నెంబరు
(5)	4" వ్యాసం కలిగినది రిఫిలక్స్ వాల్వు డెలివరీకి ...	1 నెంబరు
(6)	మేన్ హోలు మూత 2'-0 × 2'-0 ...	1 నెంబరు
(7)	4" వ్యాసము కలిగిన జి. ఐ. పైపు ...	370 అడుగులు
(8)	3" వ్యాసము కలిగిన జి. ఐ. పైపు ...	400 అడుగులు
(9)	2" వ్యాసము కలిగిన జి. ఐ. పైపు ...	580 అడుగులు
(10)	4" వ్యాసము కలిగిన ఫ్లాన్జాట్ కాక్ ...	10 నెంబర్లు

(సం) ఎ సంగప్ప,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, 3 P. కర్నూలు.

యు. ఎస్. ఎస్. ఆర్. ప్రభుత్వము 1961-62 స్కాలర్ షిప్పులు

స్టాటిస్టిక్స్, మేథమాటిక్సు, ప్లానింగ్ అండ్ ఎడ్యుకేషన్, సైకాలజీ, హిస్టరీ, పాలిటికల్ ఎకానమి అండ్ ఫిలాసాఫీలయందు యు. ఎస్. ఎస్. ఆర్.లో పోస్టు గ్రాడ్యుయేటు విద్యల నభ్యసించుటకు, యు. ఎస్. ఎస్. ఆర్. ప్రభుత్వము మంజూరుచేసిన అయిదు స్కాలర్షిప్పులు పొందుటకు అగ్రులైనవారినుండి దరఖాస్తులు కోరడమైనది.

కాలపరిమితి : 2—3 యేండ్లు.

విలువ : (ఎ) మెయింటెనెన్సు అలవెన్సు నెలకు రూబుల్సు 1000—1500 (వాతవి) (రు. 476—714 సుమారు); (బి) ట్యూషన్ ఫీజునుండి మినహాయింపు; (సి) ఉచిత వైద్య సౌకర్యము; (డి) పాఠకములు, యితర సాధనములు కొనుటకు; (ఇ) నెలలో దినములు యు.ఎస్.ఎస్.ఆర్.లో గడిపేటట్లయితే శానిటోరియాకు లేక విశ్రాంతి గృహమునకు వెళ్ళివచ్చుటకు ఇవ్వబడు పుల పాసెస్, భర్చులకు రూబుల్సు 1500(వాతవి)(సుమారు రు. 714) (ఎఫ్) వస్త్రములకు సుమారు రూబుల్సు 3,000 (వాతవి). (సుమారు రు. 1428); (జి) యు. ఎస్. ఎస్. ఆర్. నుండి ఇండియాకు టూరిస్టు/సెకండ్ క్లాసు ప్రయాణ పాసేజి యివ్వబడును.

అర్హతలు : (i) అభ్యర్థులు యూనివర్శిటీలలోను, కాలేజీలలోను, లేక అందుకు సమానమైన సంస్థలలోను హెచ్చు విద్యార్హతలుగల ఉపాధ్యాయులుగా నుండవలెను లేక గుర్తింపబడిన రిసర్చి సంస్థలలో రిసర్చి పనులు చేయుచుండవలెను; (ii) తమ పై అధికారుల చే శిఫారసు చేయబడిన అభ్యర్థులు దగ్గరా సుచేయుటకు అర్హులు. కనీస అర్హతలు : (i) ఆయా సబ్జక్టులలో రెండవ శ్రేణి మాస్టర్స్ డిగ్రీ; (ii) కనీసము రెండేండ్లు విద్యాబోధన, లేక ప్రాక్టికల్ లేక రిసర్చి అనుభవము ఆయా సబ్జక్టులందు కలిగియుండవలెను.

* వయస్సు : 1961 సెప్టెంబరు 1 వ తేదీకి 35 యేండ్లు.

దరఖాస్తులు అంటుకొనుటకు లభ్యము లేదు : 1961 ఆగస్టు 31 వ తేదీ. దరఖాస్తులు, యితర వివరములు పొందుటకు :

మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్
స్కాలర్షిప్స్ డివిజన్—సెక్షన్ Sch 1. రూమ్ నెం. 21.
'1' బ్లాకు, (నార్తు బ్లాకు సమీపం), సెంట్రల్ సెక్రటేరియట్, న్యూఢిల్లీ.

DA 61/267

క్రీడారంగం

ఇంగ్లండుకు ఆధిక్యత: 367 కు ఇన్నింగ్స్ సమాప్తి

బారింగ్టన్, ఆలెన్‌ల ప్రజ్ఞ: రెండవసారి ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో అభివృద్ధి

మాన్‌చెస్టర్, జులై 29:

మొదటి ఇన్నింగ్స్‌లో 177 పరుగుల లోటులోపడిన ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్‌లో ధాటిగా ఆడి మూడవరోజుకు ఆట ఆపు చేసినదానికి ఎట్టినష్టం లేకుండా 63 పరుగులు గావించింది.

ఇంగ్లండ్-ఆస్ట్రేలియా నాల్గవటెస్టు క్రికెట్‌పోటీలో ఇంగ్లండు మొదటి ఇన్నింగ్స్‌లో 367 పరుగులకు "ఆల్ డౌన్" అయింది. ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్‌లో ఎట్టినష్టంలేకుండా 63 పరుగులు చేసింది.

గెలుపు సాధించడం సంగతి అలా వుంచి, పోటీని 'డ్రా' చెయ్యాలి అంటేనే ఆస్ట్రేలియా తీవ్ర శ్రమ పడాలి.

మొదటి ఇన్నింగ్సులో ఇంగ్లండు ధీమాగా నిలవగలిగిందంటే కెన్ బారింగ్టన్, జాన్ మ్యూరే, డేవిడ్ ఆలెన్‌ల కృషే ముఖ్యకారణం.

శ్రీ బారింగ్టన్ 78 పరుగులు చేశారు. అరవై నాలుగ్గంటలుగా జాన్ మ్యూరేతో కలిసి 60, ఏడవ వికెటు జంటగా ఆలెన్‌తో కలిసి 86 పరుగులు చేశారు.

నిన్న సాయంకాలానికి ఔటు కాకుండావున్న పీటర్ మే, బ్రియాన్ క్లోజ్ 212 పరుగులకే ఔటు అయినా పైన పేర్కొన్నవారు వచ్చి ఇంగ్లండు స్కోరును ముందుకు సాగించారు.

స్కోరు వివరమిది:

ఆస్ట్రేలియా మొదటిఇన్నింగ్సు 190. ఇంగ్లండు: మొదటిఇన్నింగ్సు 367.

(బుల్లార్ 63, రామసుబ్బాయంపు 2, నెస్ట్వెల్ 16, మే 95, క్లోజ్ 33, బారింగ్టన్ 78, మ్యూరే 24. ఆలెన్ 42, టూలిస్ 8, సాదామ్ 4, ఫ్రేజర్ (ఔట్ కాలేదు) 0, ఎక్స్‌ట్రాలు 7.

జేవిస్టన్ 70 పరుగులకు మూడు వికెట్లు మెకెంజీ 106కు రెండు, మాక్ 81 కు 1, సింప్సన్ 23 కు వాలుగు వికెట్లు పడగొట్టారు.

వికెట్లు పడిన దశలు: 1-8, 2 43, 3-104, 4 212, 5-212, 6-272, 7.318 8-302, 9 367.

ఆస్ట్రేలియా: రెండవ ఇన్నింగ్స్-ఎట్టినష్టం లేకుండా 63.

సింప్సన్-29 (ఔట్ కాలేదు), లారే (ఔట్ కాలేదు) 33 ఎక్స్‌ట్రా 1.

హైదరాబాద్ ఫుట్‌బాల్ పోటీ "డ్రా"

హైదరాబాద్, జులై 29: హైదరాబాద్ మొదటి డివిజన్ లీగ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు సందర్భంగా నేటి సాయంకాలం ఫతే మైదానంలో హైదరాబాద్ గోవర్స్‌కు, హైదరాబాద్ స్పోర్టింగ్‌కు జరిగిన మ్యాచ్ 'డ్రా' అయినది.

ఎవటూ ఒక్కగోలు చెయ్యలేదు.

కృష్ణన్, లాల్‌ల ఓటమి

హిల్వర్సమ్ (హాలెండ్), జులై 28: ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటులో డబుల్స్ సెమిఫైనలులో నేడు ఆస్ట్రేలియనులు శ్రీ పెయిరీ శ్రీ న్యూకోంబే, భారతీయులు శ్రీకృష్ణన్, శ్రీలాల్‌లపై 6-3, 0-6, 6-3 గేములతో గెలుపొందారు.

సింగిల్స్‌లో శ్రీకృష్ణన్ ఈ వరకే సెమిఫైనల్సు చేరుకొనివున్నారు. నేడు ఒక క్వార్టర్ ఫైనలులో శ్రీ హోవే శ్రీ ప్రేమ్‌జిత్ లాల్‌పై 6-0, 6-3 గేములతో సులభవిజయం సాధించారు.

ఫ్రేజర్ (ఆస్ట్రేలియా), ముల్లిగాన్‌లు (ఆస్ట్రేలియాకూ) సెమిఫైనల్సు చేరుకున్నారు.

ఆత్మకూరు తాలూకాలో అతివృష్టిబాధ

వరి, వేరుశనగపంటల నష్టం

ఆత్మకూరు, జూలై 28: కర్నూలు జిల్లా ఆత్మకూరు ప్రాంతంలో మృగశిర ప్రవేశంలో పంటలకు అనుకూలమైన వర్షాలు పడినందున వరి విత్తనాలు, కోర, ఆరిక, పెరుశనగపైర్లు వేశారు. పైర్లు వేసిన ఒక వారం రోజులకే మరల వర్షాలు ప్రారంభమై నేటివరకు వదలలేదు. ఒక నెలరోజులుగ నిత్యమూ వర్షము విడవకుండ కురుస్తున్నది. వేసిన విత్తనాలు మొలక రాకమునుపు నుంచి వర్షం అధికం కావటంవల్ల, తర్వాత సేద్యాలు జరగకపోవటానికి అవకాశం కల్పించడంవల్ల ఈ ప్రాంత గ్రామాలలో భూములల్నీ బంజరు భూములుగ కనిపిస్తున్నవి.

ఈ పట్టణానికి పరిసర గ్రామాలకు, పరిపంటకు ముఖ్య ప్రాంతాలైన కురుకుంద, వడ్లరామాపురం, ఇందికేశ్వరం, బావాపురం, శ్రీపతిరావుపేట, క్రిష్ణాపురం, సిద్దేపల్లి, కొత్తెల్లి వగైరా గ్రామాలలోని వేలాది ఎకరాలు అధిక వర్షాలతో దెబ్బతిని పంటపండే అవకాశం లేకుండాపోయినవి.

ఈ పట్టణంనుకచి, పరిసర గ్రామాలను వేరు చేసున్న 'భవనాళి' నది మూడు రోజులుగ నిండు ప్రవాహంతో వుండి రాకపోకలకు వీలు లేకుండా చేసింది. ఆ గ్రామాలనుంచి వచ్చే పాఠశాల విద్యార్థులు కూడ రాలేక పోయారు.

గతి సంవత్సరం "అనావృష్టికి లోనై అమిత కష్టాలపాలైన ఈ ప్రాంతి ప్రజలు ఈ సంవత్సరం "అతివృష్టి" వల్ల కలిగే విపరిణామాలను కూడా చవి చూశారు వ్యవసాయపు పనులపై ఆధారపడిన ఈ గ్రామాలలోని ప్రజలు పొలాలలో పనులులేక నానా యాతనలు పడుతున్నారు.

90 సంవత్సరాల ఒక వృద్ధుడు తన జీవితంలో, ఈ ప్రాంతంలో ఎడతెరిని లేనిఇటువంటివరా లకురుగువలేదన్నారు.

దక్షిణకొరియా రాజ్యాంగం: లాంఛనంగా ఆమోదం

జనవాక్యసేకరణలో 42 వేలమంది అనుకూల్యం: 22 వేలమంది ప్రతికూలం

శాలిస్బరీ, జులై 28: దక్షిణ కొరియాకు బ్రిటన్ సూచించిన కొత్త రాజ్యాంగం ప్రతిపాదనలపై బుధవారం నాడు జరిగిన అధికారిక జనవాక్య సేకరణ పూర్తి ఫలితాలు రాత్రి తెలిశాయి. 80 వేలమంది వెళ్లవాళ్లూ, 4 వేల మంది ఆఫ్రికన్లూ ఈ 'జనవాక్య' సేకరణలో పాల్గొనటానికి అర్హులని మొదటే నిశ్చయించారు.

ఆ విధంగా ఇందులో పాల్గొన్న వారిలో 41,940 మంది అనుకూల్యం వెల్లడి కే 21,846 మంది ప్రాతికూల్యం వెల్లడించారు.

అంటే తెల్లవాళ్లు కూడా చాలా మంది ప్రాతికూల్యం వెల్లడించారన్న మాట.

అయినా ఇది తెమిళ అమోఘవిజయమనీ, దీని ఫలితంగా రొడీషియాజాతి అనేది ఒకటి ఆవిర్భవిస్తుందనీ ప్రధాని సర్ ఎడ్గార్ వైట్‌హెడ్ ప్రగల్భం పనికొను.

ఈ జనవాక్యసేకరణ సందర్భంలో ఆఫ్రికన్ వాడలవద్ద పోలీసు, సైనిక బలగాలను పెద్దఎత్తున మోహరించి వుంచారు. నిన్న రాత్రి ఒక ఆఫ్రికన్ వాడ వద్ద కొద్దిమంది ప్రదర్శనం జరపగా, ఈ బలగాలు బాష్పవాయు బాంబులు విసిరివారిని చెదరగొట్టారు. ప్రధాని దీనిని పెద్ద విజయంగా పరిగణిస్తున్నా, అనుకూలుర సంఖ్యలో సగం ప్రతిచిలుకే ప్రతికూలుర సంఖ్య కూడా వున్నందువల్ల నిజానికి ఇది విజయమే కాదని ఆయన వ్యతిరేకులన్న తెల్లవారు కూడా అంటున్నారు.

ప్రతిపాటపై భీమా

గుజరాత్ రైతుకు భీమా ధనం చెల్లింపు

భారత్‌లో తొలి ప్రయోగం

అహమ్మదాబాద్, జులై 28:— కేంద్ర సహకార భీమాసంస్థ నిన్న సాయంకాలం ప్రతిపాటపై భీమా చేసుకున్న గుజరాత్ రైతుకు భీమా ధనాన్ని చెల్లించింది. ఈ విధంగా పంట భీమా ధనాన్ని చెలించటం భారతదేశంలో ఇది మొదటిసారి.

సహకార సంస్థ తరఫున గుజరాత్ సహకార సహాయమంత్రి శ్రీ జస్వంత్ లాల్ రు 2140 చెక్కును రైతు కిచ్చారు. దేశంలో పంటలు, పశువులపై భీమా పథకాన్ని ఏర్పాటుచేసినందుకు సహాయమంత్రి సంస్థను అభినందించారు.

ప్రయోగ పథకంగా పంట భీమా పథకాన్ని వీడాదిక్రితం ప్రారంభించినట్లు సంస్థ చైర్మన్. శ్రీ జ్యోతీంద్ర మెహతా పత్రికా వర్గాలకు తెలారు.

పించనుదారుల పునర్నియామకం

రద్దుచేయాలని కోరిన తీర్మానానికి మొదటిస్థానం

న్యూఢిల్లీ, జులై 27: ఉద్యోగ విరమణచేసిన ప్రభుత్వోద్యోగులను తిరిగి ప్రభుత్వోద్యోగాలలోకాని ప్రయివేటు ఉద్యోగాలలోకాని చేర్చుకొనకుండా నిషేధిస్తూ ఒక శాసనం చెయ్యాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానము లోకసభ వచ్చే సమావేశంలో చర్చించబోయే అనధికార తీర్మానాల జాబితాలో మొదటిదిగా వచ్చింది.

సోషలిస్టుసభ్యుడు శ్రీ అర్జున్‌సింగ్ భదూరియా ప్రవేశపెట్టిన ఈ తీర్మానం క్రిందటి లోకసభ సమావేశంలో అసంపూర్తిగా చర్చించివదలిన వ్యక్తుల ఆదాయాలలో వ్యత్యాసాలను తగ్గించాలనే శ్రీ కాళీకాసింగ్ (కాంగ్రెసు) తీర్మానాన్ని పూర్తిగా చర్చించిన తరువాతనే చర్చకు తీసుకుంటారు.

ఢిల్లీలో ఏర్పాటు చేసినట్లే యితర నగరాలలోకూడా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కంటిబ్యూటరీ ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ డా॥ కె. బి. మీనన్ (పి. ఎస్. పి.) ప్రవేశపెట్టిన తీర్మానానికి కాలట్‌లో రెండవస్థానం వచ్చింది. వార్తాపత్రిక పరిశ్రమలో నానాటికీ పెరుగుతున్న గుత్తి యాజమాన్య వైఖరిని అరికట్టుటకు, అట్టి యాజమాన్యం వికేంద్రీకృతమయేటట్లు చేయడానికి వాటిపై ఒక విచారణ సంఘాన్ని నియమించాలని అభ్యర్థిస్తూ కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ సి. పాణిగ్రాహి ప్రవేశపెట్టిన తీర్మానానికి మూడవస్థానం లభించింది.

"అధికారంలో ఉండే అర్హత కాంగ్రెసుపార్టీ కోల్పోయింది"

శ్రీ రంగా విమర్శ: ప్రభుత్వంలోకి రావాలని తమ పార్టీ కాంక్షిస్తోందని వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు జులై 28: "అధికారము, పదవి, మోదీనికన్న సమోహనమైనవి. ప్రేమకన్న మిన్నగా పిచ్చి ఎత్తించును. కాంగ్రెసు పక్షమును అధికారములోనుంచి దింపి ఒక నాడు స్వతంత్రపక్షము అధికారంలోకి రావాలని ఆశిస్తోంది. అధికారంలోకి వచ్చిన ప్రతిపక్షము కాంగ్రెసుతో సహితముగా కొన్ని తప్పు మార్గములు పట్టక తప్పదు. అయితే ప్రజాస్వామ్యంలో నిరంతరమైనటువంటి జాగరూకతే ప్రజాస్వామ్య రక్షణకు శ్రీరామ రక్షకాగలదు" అని శ్రీ యన్. జి. రంగా నిన్నరాత్రి బృందావన్ హోటల్లో ఆతిథేయవర్గం వారు యిచ్చిన విందు సందర్భంలో మాట్లాడుతూ చెప్పారు. విందుకు దాదాపు 500 మంది అతిథులు వచ్చారు.

శ్రీ యన్. జి. రంగా తమ ప్రసంగములో యింకా యిలా చెప్పారు: "కాంగ్రెసు స్వరాజ్యం వచ్చాక యిన్నాళ్లుగా చేసిన పరిపాలన చూస్తే అది పరిపాలనకు అనర్హమైనదని తేలిపోయింది. లంచగొండితనము, ఆశ్రితపక్షపాతము, ఇబ్బడి, ముబ్బడిగా కనిపిస్తున్నది. మన రాష్ట్రం తీసుకుంటే మామూలు ప్రజలు అనుకునేమాట దేవుడెరుగు. మంత్రులుగా రెండు ముక్కలుగా విడిపోయి పరస్పరము అక్రమవర్తన, ఆశ్రితపక్షపాతము, లంచగొండితనము ఆరోపించుకుంటున్నారు. ఒకసారి ప్రధానమంత్రి నెహ్రూయే నాతో చెప్పారు. అది ఏమనగా అట్టి ప్రభువు ఢిల్లీ వచ్చినప్పుడు తన పార్టీకి ఎక్కువ మెజారిటీ లేనందున, తను అధికారంలో నుంచి తప్పుకొని ప్రతిపక్షానికి ఒక అవకాశం యిచ్చానని, పార్టీ కొన్నాళ్లు అధికారంనుంచి తప్పించుకోవడంవల్ల కట్టుదిట్టం చేసుకోవడం సాధ్యమనీ చెప్పారు. అవి నాకు తెలియజేశారు. మరి ప్రధానమంత్రి మాటకు యీనాడు తాన్ని తమకు వర్తింపచేసుకోరు; అంతేగాదు. ఏటా ప్రతిపక్ష నాయకుడు ఒకసారి మంత్రివర్గంమీద విశ్వాసరాహిత్యతీర్మానం ప్రతిపాదిస్తూ వుంటాడు. ఒక వేళ ప్రతిపక్ష నాయకుడు ప్రతిపాదించకపోయినా సభా నాయకుడే ప్రతిపక్ష నాయకుని ప్రతిపాదించమని అడుగుతాడు. మరి ఆ సంప్రదాయాలేవీ మనదేశంలో మచ్చుకైనా కనిపించవు. పదవులను కలకాలం అంటిపెట్టుకొనిఉండటం ఎలాగా అని కాంగ్రెసువారు చూస్తున్నారు. కాంగ్రెసులో బాధ్యతగల స్థానంలోవున్న ఒక పెద్దమనిషి పదేళ్లు మించినవారంతా ఎన్నికలనుంచి తప్పుకోవాలని సూచించగా ప్రధానమంత్రే దాన్ని ఖాతరు చెయనవసరంలేదన్నారు. అన్నాలలో భూమిపిచ్చివేషం తారస్థాయిని అందుకొని అనాచకం తాండవమాడుతుండగా రాష్ట్ర ప్రభుత్వం అసమర్థమైవుండగా, ఆప్రభుత్వాన్ని కేంద్రం రద్దుచేయలేదు. కాని ఒరిస్సాలోమాటుకు ఎన్నికలు జరిగినపుడు తన ప్రభుత్వ అధికారబలాన్ని సంపూర్ణంగా వినియోగించి ఎన్నికలలో నెగ్గామనిపించుకున్నారు. ఇది పూర్తి నిష్పక్షిక పరిపాలనకు మచ్చు.

"నిప్రభుత్వంయొక్క దాని ప్రథమ కర్తవ్యం ఏమిటి ఆ దేశంయొక్క స్వాతంత్ర్యాన్ని, సరిహద్దులను సమర్థంగా రక్షించుకోవడమే. ఈప్రాథమిక విధి నిర్వహణను మన ప్రధానమంత్రి కొనసాగించలేకపోయారు. టిబెట్ మీద చైనాయొక్క సర్వ స్వాతంత్ర్యాధికారాన్ని గుర్తించి భారతదేశం దానికి పత్రాసు యిచ్చినప్పుడే మన ప్రధాని మంత్రి పప్పులో కాలువేశారు. అందువల్లనే గుట్టు చప్పుడు కాకుండా చైనా సేనలువచ్చి 12 వేల చదరపుమైళ్ళలో కాలూనగలిగింది. వాటిని మళ్ళీగొట్టడానికి మన ప్రధానమంత్రి చేసింది శూన్యము. విక్కరాజ్యసమితి సభకువెళ్లి సాధించిన జేమీలేకపోగా వారు అపహాస్యంపాలై దేశంయొక్క ప్రతిష్ఠకూడా యినుమడింప చేయలేక పోయినారు.

ఇక జేజీయరంగంలో ఎక్కడచూసినా శాంతిభద్రతలు హుళక్కి. పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం భాగస్వాములైనా, చిత్తరంజన్ రైలుఇంజన్ కర్మాగారము, బెంగుళూర్ యంత్రపరికరాల కర్మాగారముతప్ప మిగతావన్నీ ఎంతమాత్రమూ సమర్థంగా నిర్వహింపబడటంలేదు. ప్రభుత్వం నిర్వహించే సంస్థలో నూటికి 50నయాపైసలు లాభం వస్తోంది అంటే అది ఏమి వాణిజ్యశాఖలో వర్తక వాణిజ్యాల్లో పేరుప్రఖ్యాతులు గాంచిన రాజధాని నగర వర్తక బృందమే నిర్ణయింతురుగాక.

సహకారసేద్య విధానమనిపెట్టి రైతులను నాశనంచేస్తున్నారు. ఏవిధంగా చూసినా కాంగ్రెసు పక్షం పరిపాలనమంచి తప్పుకోవలసిందే. ఉత్తమమైన ఆదర్శాలను కిలిగినటువంటి స్వతంత్ర పక్షం అభ్యర్థులను ప్రజలు బలపరచగలరనే విశ్వాసం నాకుఉంది.

శ్రీ ఆర్. వి. సుబ్బారావు స్వతంత్ర పక్షంలో అంతరాజాలు ఉన్నారని చెపుతున్న కాంగ్రెసువారు, విజయనగరరాజు, పిఠాపురంరాజు, కురుపాంజా, రామచంద్రపురంరాజా, బొబ్బిలిరాజా, చల్లపల్లిరాజా, కాపిలేశ్వరపురంరాజా, వెంకటగిరిరాజా, ఏపార్టీలో ఉన్నారో ఒకసారి అంతర్వీక్షణ చేసుకుంటే మంచిదన్నారు.

స్థానిక సంస్థల ఉద్యోగుల అక్కౌంటు టెస్టు ఫలితాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జులై 26: ఏప్రిల్ నెలలో జరిగిన స్థానికసంస్థల ఉద్యోగుల అక్కౌంటు టెస్టు ఫలితాలు ఈ క్రింద ప్రకటిస్తున్నాము:—

ప్రథమశ్రేణి:- 34, 35, 195, 300, 301.

ద్వితీయశ్రేణి:-6 8 13 నుంచి 17 వరకు 20 29 31 33 36 38 43 45 48 51 57 65 87 89 96 97 101 112 113 114 116 122 125 127 129 135 139 140 146 150 153 154 157 159 162 165 174 175 183 184 196 217 219 236 239 246 నుంచి 249 వరకు 251 260 265 271 273 275 276 278 280 291 296 నుంచి 299 వరకు 302 నుంచి 306 వరకు 311 314 318

యస్. యస్. యల్ పాఠ్యగ్రంథాలు

విద్యాశాఖ ద్వారా పంపిణీకి ఆలోచన

హైదరాబాదు, జులై 29 — యస్. యస్. యల్ సి పాఠ్యగ్రంథాలను ప్రభుత్వప్రెస్‌లో ముద్రించి రాష్ట్రంలో విద్యాసంస్థలకు పంపకం బాధ్యతతో రాష్ట్ర విద్యాశాఖకు అప్పగించవలసిందిగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పంకజేశ్వర రావు విద్యాలయాల రిజిస్ట్రార్‌లకు ప్రాంతీయ విద్యాసంచాలకులకు విద్యాశాఖ మంత్రి శ్రీ బి. ఎ పటాభిరామారావు సేతు శాసన సభలో తెలిపారు. వారివద్ద నుండి యిందుకు బాధ్యత లేదని కూడా ఆయన చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి పట్టాభిరామారావు ప్రశ్నకు సమాధానం చెబుతూ విద్యాశాఖ మంత్రి ఈ పాఠ్యగ్రంథాల సరఫరా విషయమై ప్రభుత్వానికి కూడా కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. కాని యిదంతా విద్యా విద్యాలయాలకు సబంధించిన హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు సంపటానికి ఏర్పాట్లు చేయబడాయని అంగువల్ల హెడ్మాస్టర్లు సహకరించితే ఈ ఇబ్బందులు తొలగించవచ్చు అన్నారు. పటాభిరామారావు ఆంధ్ర విద్యాలయం వారు ఒప్పుకొంటే తమిళనాడు రాష్ట్రప్రభుత్వం కూడా యస్. యస్. యల్ సి గ్రంథాల ముద్రణను, పంపకాన్ని బాధ్యత వహించగలరని విద్యాశాఖ చెప్పారు.

ప్రధానికి బెదిరింపు లేఖ

నేరస్థుడికి 6 నెలల తీర్పు

కర్నూలు, జులై 25: శ్రీ నెహ్రూ ప్రాణాలకు ముప్పు తలపెడతానని బెదిరిస్తూ లేఖవ్రాసిన నేరస్థుడు జేమ్ వారాయణ్ అనే యువకుడికి కర్నూలు మేజస్ట్రేట్ నెలల కఠినశిక్ష విధించారు.

ఇతడు ఆగస్టు 24,1959 వ తేదీన వారాయణ్ పేరిట ప్రధానికి వ్రాశాడు. ఆ లేఖను ప్రధాని ఆంధ్ర కార్యదర్శి అందుకుని కేంద్ర పరిశోధనా బ్యూరో డైరెక్టర్‌కు పంపించారు.

పరిశోధనవల్ల ఈ పుత్రికాన్ని ఫిలిప్పీన్సు పేరు జేమ్ వారాయణ్ అని, పుత్రికలో వ్రాసిన ప్రకారం వారాయణ్ శ్రీ వాత్సవ కేసులో నిందితుడిగా చేర్చినపేరని తేలింది. ఈ లేఖ, 1959 సంవత్సరంలోని మార్చి 17 మరియు 5 తేదీలలో వ్రాయబడిన మరో రెండు లేఖలు ఒకే దస్తూరిలో వున్నాయని, వాటిలోని దస్తూరీ నిపుణుడు నిర్ధారించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

మంగళవారం, ఆగస్టు 1

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 విజయవాడ వలె 7.45 సంగీత శిక్షణ 8-15 హిందీ వా॥ 8-30 దేవేంద్ర ముద్దేశ్వర్ : వేణువు.

మ॥ 11-40 ఉ. పాఠశాలకు 12-10 ఉ. పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం 1 సుగమ్ సంగీత 1-15 నియాస్ అహ్మద్ ఖయాల్ 1-30 వాద్యగోష్ఠి 2 బి వలె 2-10 ఉ. వా॥ 2-20 బి వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 తిలక్ గారి గీతారహస్యము : ప్రసంగం 6-30 'నగర వాణి': కావ్యగానము లలిత సంగీతం 7-15మరాఠీ శ్రోతలకు : రాగ్‌రంగ్ 7-30 క్రీడాసమీక్ష 7-40 విరామసంగీతం 7-45 రేడియో వార్తావాహిని 8 ఉర్దూ ప్రసంగం 8-10 విరామ సంగీతం 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-25 విరామ సంగీతం 8-30 దేవేంద్ర ముద్దేశ్వర్ : వేణువు 8-45నియాస్ అహ్మద్ : ఖయాల్ 9-15 ఉ. వార్తలు 9-30 దేవేంద్ర ముద్దేశ్వర్ : వేణువు 10-00 నియాస్ అహ్మద్ : ఖయాల్ 10-30 వాతావరణ సూచన.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె.

మ॥ 11-40 ఎ వలె 12-10 వీణ: నిలయవిద్వాంసులు 12-30 ఎ వలె 2 ఆర్. రాధ, ఆర్. నాగలక్ష్మి.

సా॥ 6 ఎ వలె 6-30 గ్రామసుల కార్యక్రమం 7-15 గ్రామసుల కార్యక్రమం 7-45 ఎ వలె 8 తిలక్ న్యాయ విచారణ: నాటకము 8-30 ఎ వలె 9-15 ఆర్. రాధ, ఆర్. నాగలక్ష్మి 9-30 హరికథ : విజయవాడనుండి రిలే 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని 6-55 ప్రసారవిశేషాలు 7-15 సుందరపల్లి సూర్యనారాయణమూర్తి : కారిసెట్ 7-45 స

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

ఉదారంగా విరాళాలు ఇచ్చి నిధి సేకరణను జయప్రదం చేయండి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాదీ దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక సౌకర్యాలు, వసతులు ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వున్నది. కనీసం 12 లక్షల రూపాయలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక సంఘ నియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమానికి ఉద్యమించింది. పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్న నిధి సేకరణ కమిటిని విరాళాలు ఇచ్చి, జయప్రదం చేయవలసిందని 'ఆంధ్రపత్రిక' విజ్ఞప్తి చేస్తున్నది.

విరాళాల వివరాలు

మద్రాసు, జులై 30: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి 29 వ తేదీన ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

రు. న పై

దామెర్ల రమాకాంతరావు (ఎం. ఎల్. సి) 116-00
కిల్లంశెట్టి వాసుదేవరావుసన్స్ జయపూరు 11-00
కొత్తపల్లి నారాయణమ్మ జగన్నాథపురం 5-00
కొయిపురం రామయ్య పర్లాకిమిడి 1-00
వడ్డే సత్యవతి యస్. చిక్కాల 10-00
సి. మల్లికార్జునరావు హైదరాబాదు-1 10-00
వి. కృష్ణమూర్తి, బందరు 10 00
కె. భాస్కరరావు, రిషీవాలీ 10-00
పడాల వెంకటరాఘవులుశెట్టి మెట్టు 10-00

ఈ క్రింది విరాళాలను పెనుగంచి ప్రోలు న్యూస్ ఏజంటు శ్రీ యస్. నరసింహారావు వసూలుచేశారు.

పెనుగంచిప్రోలు:
స్వామి కృష్ణయ్య 5-00
,, రాజయ్య 11-00
కాకానికోటి వీరబసవయ్య 1-00
చీకటిముళ్ళ అనంతరాయులు 1-00
రంగలేటి పెదవెంకయ్య 2-00
ఏలేల్లి నూర్యనారాయణ 2-00
దివ్వెల వరదయ్య 2-00
రంగలేటి లక్ష్మయ్య 1-00
కోలంక:
బావవెంకన్న 2-50
,, మవుళ్లమ్మ 2-50

కొటకలూరు
చేకూరి పెంటాపాబ్ 2-00
సూర్యప్రకాశరావు 2-00
పాలెపు నరసింహారావు 1-00
నాళం జగ్గారావు, కొకినాడ 5-00
బొండాడ వెంకటసుబ్బారావు అంబాజీపేట 5-00
ఎ. భాస్కరరావు, పెద్దాపురం 5 00
ఆర్. వి. సుబ్బారావు గోకవరం 5-00
చామర్తి సాంబమూర్తి ఆజరం 5-02
బోర నారాయణరావునాయుడు ఏరుపలస 5-00
యం. వెంకట్రాజు విశాఖపట్నం 5-00
శ్రీరామా బేడింగ్ కం: పార్వతీపురం 5-00
యు ఆనందరావు పూండి 5-55
బిజినవేమిల ఆర్. శివారెడ్డి 5-00
కరణం జానకరాజు 5-00
ఏడిగ శంకరగౌడ 5-00
రొడ్డంగుంటనూరు జయలక్ష్మమ్మ జెంగంపూరు 5-00
మామిడి సాంబమూర్తి పద్మనాభం 4-50
సింగరాజు రామరాజు పెదవిరివాడ 4-10
సారెడ్డి గంగిరెడ్డి, వలపల్లె 4-00
అంకం మార్కండేశ్వరరావు పల్లంకుర్రు 3 00
కె. పి. బాబూరావు ధర్మవరం 3-00
ఏగుళోల కృష్ణమూర్తి, బూరగం 3-00
బోళ్ళపాడు:
ముదునూరు సత్యనారాయణ మూర్తి 2-00
నంగా శివారెడ్డి 1-00
బి. వి. యస్. పాత్రుడు విశాఖపట్నం 2-00
కె. వి. రమణమూర్తి, విజయనగరం 2-00
సుధ:
లేడీస్ హాస్టల్-విశాఖపట్నం 2-00

ముఖ్య గమనిక

నిధికి మనిఆర్డర్ల ద్వారా విరాళాలను ఈ చిరునామాకే పంపాలి:

శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి ఉద్ధరణ నిధి,
C/o ఆంధ్రపత్రిక,
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1.

***

కవర్లలో డబ్బుపెట్టి పంపవద్దనికూడా మనవి; ఇది తపాలా శాఖ నియమాలకు విరుద్ధం; పైగా సక్రమంగా అందకపోయే ప్రమాదం కూడా ఉన్నది.

పల్లిసారథి
రెయ్యా అదిలక్ష్మమ్మ 1-00
ఆర్. శ్రీహరి 1-00
మల్లా వెంకటరత్నం వాలేరు 1-00
వంగల శివరామయ్య 1-00
గజేపల్లి కృష్ణమూర్తి 1-00
యం. సీతారామయ్య, పెదతరిమి 1-00
పరిడాల శ్యామసుందరరావు వీరఘట్టం 1-00
మద్దూరి నారాయణమూర్తి కొత్తపేట 1-00
యల్. కనకదుర్గ, గోపన్నపాలెం 1-00
చాగంటి రామారావు చింతలపూడి 1-16
యస్. యన్ ముత్తునాగౌడ్ పేరనికి 1-00
యం నరసింహులు, కర్నూలు 1-00
బి. కృష్ణప్ప, గుంటకల్ 1-00
నంద్యాల:
మహీంద్రకరు శేషమ్మబాయి 1-00
కనికి మద్దులేటు 1-00
కాసంశెట్టి వెంకటస్వామి, సి. బండమీదపల్లి 1-16
జె. పుల్లయ్య, యోరగుడి 1-06
ఆర్. సి. వెంకట్రాముడు పైలబోయిన పల్లి 1-10
మల్లాది రామనాథశాస్త్రి హైదరాబాదు 5-00
మద్రాసులోని అమెరికా సమాచార శాఖ సిబ్బంది విరాళాల వివరాలు.
కొటూరి జగన్మోహన్ 5-00
మద్దాల రఘవరామచంద్రరావు 5-00
కె. యస్. రామకృష్ణమూర్తి 5-00
ఆకుండి రామకృష్ణ 5-00
కె. పి కృష్ణమశెట్టి 5-00
ఒక తిమిళభక్తుడు 3-00
ఆర్. కె. అయ్యర్ 2-00
టి. కె. గోపీనాథన్ 1-00
ఎ. యం. రాజా 1-00
యస్. వైద్యనాథన్ 1-00
వెలివెల చిన్నకోటయ్య పక్కలగడ్డ 5-00
పి. ఆర్. సుబ్బయ్యనాయుడు మద్రాసు-1 2-16
కోడపేటి నాగలింగం, వీరవల్లి 1-00
తెనాలి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది:
పొన్నాడ లక్ష్మీనారాయణ 5-00
,, సీతారామమ్మ 5-00
నెమధం వెంకటచలపతిరావు 10-00
పెనుమూడి బసవశంకర్రావు 2-00
రామరాజు వెంకటేశ్వర్లు 2-00

★

గమనిక

29 వ తేదీన మని ఆర్డర్ల ద్వారా అందిన రు. 455-40 ల విరాళాల వివరాలను రేపు ప్రకటించడమవుతుంది.



Jaec-"Aturia"
Electrical Submersible Pumps
అయెక్ "అటోరియా"
విద్యుత్ జలాంతర పంపులు
350 అడుగుల లోతు నుండి కూడా నీటిని తోడుటకు ఉపయుక్తమైనవి
వ్యవసాయం పారిశ్రామిక గృహోపయోగములకు తగినవి
జాన్ & కంపెనీ
ఐ. ఏ. ఇ సి (హైదరాబాద్) లిమిటెడ్,
గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్
బ్రాంచ్:
5-1 38 రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాద్



ఫిబ్రవరి చివరన ఎన్నికలకు అనేకరాష్ట్రాల ఆమోదం

అన్నిచోట్ల ఎన్నికలు పూర్తయిన తర్వాతే ఫలితాల ప్రకటన: కమీషనర్ వెల్లడి

పాట్నా, జులై 29: రానున్న సాధారణ ఎన్నికలను 1962 ఫిబ్రవరి చివరి వారంలో జరుపటానికి అనేక రాష్ట్రాలు అంగీకరించాయని ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ కె. వి. కె. సుందరం నేడు అన్నారు.

కొన్ని రాష్ట్రాలకిది అసౌకర్యంగా ఉండవచ్చుననీ అయితే కుంభమేళా, హోలీ పండుగుల వలన ఎన్నికలను మార్చిలో జరుపటానికి సాధ్యంకాదనీ అందువల్ల ఫిబ్రవరిలోనే ఎన్నికలు జరిపేందుకు ఆయా రాష్ట్రాలు సిద్ధపడాలనీ ఆయన అన్నారు. ఒకటే రెండు నెలలలో ఎన్నికల తేదీల విషయంలో తుది నిర్ణయం జరుగగలదని కూడ ఆయన వెల్లడించారు.

దేశంలోని ఏ భాగంలో ఇంకా ఎన్నికలు జరుగవలసి ఉన్నా మొత్తం ఫలితాలు ప్రకటించకూడదనుకుంటున్నామనీ, ఒక ప్రాంతంలోని ఫలితాల ప్రభావం వేరొక ప్రాంతి ప్రజలపై ప్రసరించకుండా ఉండటానికే ఇలా చేయటం జరుగుతున్నదనీ శ్రీ సుందరం అన్నారు.

అఖిల భారతి పార్టీలుగా పరిగణనను అభ్యర్థిస్తూ 15 రాజకీయ సమూహాలనుండి ఎన్నికల సంఘానికి దరఖాస్తులు వచ్చాయనీ, లోహియా వర్గపు సోషలిస్టు పార్టీకి అఖిలభారత పరిగణన ఇచ్చే విషయం ఎన్నికల సంఘం పరిశీలిస్తున్నదనీ, వాల పార్టీలు గత జనరల్ ఎన్నికల తరువాత ఉద్భవించినవి కావటం వల్ల అఖిలభారత పరిగణన ఇవ్వదగిన పార్టీ బలాన్ని కొలచటానికి ఎన్నికల సంఘం ఒక క్రొత్త మాత్రాన్ని రూపొందించవచ్చుననీ శ్రీ సుందరం అన్నారు.

ఒరిస్సా మధ్యంతర ఎన్నికలలోనూ మరికొన్ని ఎన్నికలలోనూ బ్యాలెట్ పత్రాలపై గుర్తులువేసే పద్ధతి చాల సంతృప్తికరంగా కనిపించిందనీ 1962 సాధారణ ఎన్నికలలో ప్రతి 900 ఓటర్లకూ ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారనీ ఒక్కొక్క నియోజక వర్గానికి దాదాపు 75 పోలింగ్ కేంద్రాలు ఉండగలవనీ శ్రీ సుందరం వెల్లడించారు.

పంటలకు భీమా: త్వరలో అమలు

హైదరాబాద్, జులై 29:— సాధ్యమైనంత త్వరలో పంటలకు భీమాపథకమును ప్రభుత్వం అరంభించాలనుకుంటున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు శాసనసభలో చెప్పారు

గవర్నరు ప్రసంగమునకు అభినందనతీర్మానముపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ పంటల భీమాపథకం పంజాబ్‌లో ఎల్లా అమలు జరుగుతున్నదీ పరిశీలించే నిమిత్తము ఒక ఉద్యోగిని పంజాబ్ పంపాలని నిశ్చయించినట్లుకూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

నిరాయుధీకరణ చర్చలు:

రష్యా, అమెరికాల ధోరణిలో అభ్యుదయకరమైన మార్పులు

మాస్కో సభ వాయిదా: కొద్దివారాల్లో వాషింగ్టన్‌లో తిరిగి చర్చలు

మాస్కో, జులై 29:

నిరాయుధీకరణసమస్యపై సోవియట్, అమెరికన్ ఉద్యోగులమధ్య 15 రోజులక్రిందట ఇక్కడ ప్రారంభమైన చర్చల్లో ఉభయపక్షాల ధోరణిలోను కొన్నిమార్పులు కనిపించాయనీ. అభ్యుదయకరమైన మార్పులుగానే నేను వీటిని పరిగణిస్తున్నాననీ అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ జాన్ జె. మెక్లాయ్ నేడిక్కడ వెల్లడించారు.

అయితే యీచర్చల్లో ఒక అంగీకారం ఏదీ కుదరనందువల్ల వాయిదా బడ్డాయి.

ఈచర్చలుకొద్దివారాల్లో వాషింగ్టన్‌లోగాని న్యూయార్కులోగాని మళ్లీ ప్రారంభం అవుతాయనీ, నిరాయుధీకరణ సంప్రతింపులు ఎలాంటి వ్యవస్థన్వారా జరగాలనే అంశాన్ని పరిష్కరించటానికి యీచర్చలు ఉద్దేశింపబడ్డాయనీ శ్రీ మెక్లాయ్ తెలియజేశారు.

మేమొక అంగీకారానికి రాకపోయినప్పటికీ, ముందు ముందు జరిగే చర్చలవల్ల ఒక ఒప్పందం కుదరవచ్చునని నేను ఆశిస్తున్నాను. అని నేటి సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుతూ అమెరికా ప్రతినిధి వర్గనాయకుడు వ్యక్తంచేశారు

అణ్వస్త్ర పరీక్షలు

అగ్రరాజ్యాలకు భారత్ విజ్ఞప్తి

సమితికార్యాలయం, (న్యూయార్క్) జూలై 29: అణ్వస్త్రపరీక్షలను ఎవరికీ వారు మళ్లీ ప్రారంభించకుండని భారతదేశం అగ్రరాజ్యాలకు నేడు విజ్ఞప్తి చేసింది. అలాంటి పరీక్షలను నిషేధించండి. తప్పనిసరి అని హెచ్చరించింది. అణ్వస్త్ర పరీక్షలపై సమితి చర్చ జరగాలన్న భారతి అభ్యర్థనను ముఖ్య ప్రతినిధి శ్రీ సి. యస్ ఝా ఒక విజ్ఞప్తి పత్రంలో వివరిస్తూ అణ్వస్త్ర పరీక్షల సంప్రదింపులలో ఏర్పడ్డ ప్రతిష్టంభన, కొన్ని రాజ్యాలు యిటీవలచేసిన ప్రకటనలు చూస్తే 'తీవ్ర ఆందోళన' కలుగుతున్నదని పోర్కొన్నారు.

సాంకేతిక విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందటం, దీనికి సంబంధించిన పరిజ్ఞానం యింకా చాలాదేశాలకు పరివ్యాప్తం కావడం, ప్రపంచ ఉద్రిక్తతలు పెచ్చుపెరుగుతూ ఉండటం, అణుశక్తి దేశాలు యీ ప్రయోగాలను పునరుద్ధరించాలన్న అభిలాష - వ్యక్తపరచటం యివన్నీ చూస్తుంటే పాటిని నిషేధించటం తప్పనిసరి అవుతున్నదని యీ పత్రం హెచ్చరించింది.

ఈ ప్రయోగాలను పునరుద్ధరించే ఏ దేశమైనా పరిస్థితి క్షీణించటానికి ప్రధాన బాధ్యత స్వీకరించవలసిఉంటుందని భారతప్రభుత్వ అభిప్రాయమైనట్లు యీ విజ్ఞప్తిపత్రం స్పష్టంచేసింది.

"సమితి సభ్య, అన్ని దేశాలకు ముఖ్యంగా పీటితో ప్రత్యేక సంబంధమున్నవాటిని, అణ్వస్త్ర పరీక్షల పునరుద్ధరణకు పూనుకోవద్దని విజ్ఞప్తిచేసే పత్రంలో ప్రపంచ ప్రజలు దానిని గట్టిగా బలపరచగలరని భారతప్రభుత్వం విశ్వసిస్తున్నది."

జర్మన్ వినోదయాత్రికుల విషాద మరణం

క్లాగన్‌ఫర్ట్ (ఆస్ట్రియా) జులై 30: అయిగురుగురు జర్మన్ వినోద యాత్రికులు 3500 మీటర్లు (11,500 అడుగులు) ఎత్తున గ్రాస్‌గ్లాక్‌నర్ పర్వతం మీద చలికి బిరబిగుసుకొని మరణించినట్లు పోలీసులు వెల్లడించారు

పశ్చిమపాకిస్తాన్లో హిందువులపై హింస

మన దేశానికి వేలాది ప్రజ వలస

జైపూర్, జులై 29:

పశ్చిమ పాకిస్తాన్ నుంచి భారతదేశానికి మళ్ళీ అనేకమంది హిందువులు వలస వచ్చేస్తున్నారు.

జూన్ ప్రారంభంనుంచి ఈ నెల 25 వరకూ సుమారు 5 వేల మంది రాజస్థాన్ సరిహద్దు పట్నమైన బార్మర్ చేరినట్లు తెలిసింది.

వీరంతా వనుకటి సింధురాష్ట్రంలోని సుక్కూర్, ఖర్పార్కర్, హైదరాబాద్, జఖోబాబాద్ పట్నాలవాస్తవ్యులు. ఆయాచోట్ల అల్ప సంఖ్యాక వర్గాలు వారాహింసలకుగురవుతున్నారనీ, భద్రతలేదు లేకుండా పోయిందనీ అంగుళేతనే తాము ఇట్లా ఇళ్ళూ వాకిళ్ళూ వదులుకొని రావలసివచ్చిందనీ వారు అన్నారు

ఈ కొందిశీకులంతా గుజరాత్, రాజస్థాన్‌లలో స్థిరపడటానికి వీలుగా కరాచీలోని భారత్ హైకమీషన్ వలస అనుమతి పత్రాలను ఇచ్చింది. బార్మర్ పట్నానికి సమీపంలో సరిహద్దు ఆవతల పాకిస్తాన్ రైల్వే అఖిల స్టేషన్ కొత్రపాలోవుంది. అక్కడినుంచి ఈ కొందిశీకులు బార్మర్ వచ్చారు.

తూర్పు సరిహద్దున అక్రమ ప్రవేశాలు

కరీంగంజ్ (అస్సాం), జులై 29: సక్రమమైన ప్రయాణ అనుమతిపత్రాలు లేకుండాతూర్పుపాకిస్తాన్‌నుంచి భారతి ప్రాంతంలో ప్రవేశించిన పాకిస్తానీలు 24 మందిని గడచిన పదిరోజులలో అరెస్టుచేశారు. వీరలో 11 మందికి తలా 6 నెలలూ కఠినశిక్ష విధించబడింది. మిగతావారిపై విచారణ జరుగుతోంది

పూనాలోవరద బీభత్సం

నెహ్రూ తనిఖీ: పౌరుల ధైర్యసాహసాల ప్రశంస

పూనా, జులై 29: వరదల సమయంలో అద్భుతధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించినందుకు పూనా పౌరులను ప్రధాని శ్రీ నెహ్రూ ప్రశంసించారు.

ఆకాశవాణిద్వారా ప్రసారం చేసేందుకు పంపిన సందేశంలో శ్రీ నెహ్రూ యిలా పేర్కొన్నారు:

"ధైర్యమే ప్రజలకు గొప్పఆస్తి. సహాయం పునరావాసాలను కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. సాధనమైనంతోటంతా పునరావాస సంకల్పన, సహాయాలను ప్రభుత్వం తప్పక చేస్తుంది.

ఇతరప్రాంతాలనుండి, కేంద్రప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలనుండి సహాయాన్ని ఆశించేహక్కు పూనాప్రజలకుంది.

పూనా తిరిగి అందమైన నగరంగా ఏర్పడుతుందని ఆశిస్తున్నాను. ఇప్పటినుండే మనం పూనానగరాన్ని పునర్నిర్మించాలి. "అత్యంత విపత్తులో వారిచూపిన ధైర్యానికి పూనాప్రజలను అభినందించాలనిపించింది.

నేనిక్కడికివచ్చి నగరానికి కల్గిన కష్టాన్ని చూడగల్గినందుకు సంతోషము రాష్ట్రపతి అస్వస్థతవల్ల కాశ్మీరునుండి రాగా నేవచ్చేందుకుపీలుపడకపోయింది

ముఖ్యమంత్రి శ్రీ చవన్ వాయత్నాల్ని త్వరితగతిని విపత్తును ఎదుర్కొన్న రాష్ట్రప్రభుత్వశక్తి ప్రశంసనీయము. పైనికోద్యోగులు చేసిన, చేస్తున్న కృషి కూడా ప్రశంసాపాత్రమే.

ముందుఅధికారులు ప్రజలను హెచ్చరించలేదని కొందరు విమర్శిస్తున్నారు. దీనిని నిర్ణయించేవాడిని నేను కాదు. విచారణ జరుగుతున్నది. ఫిర్యాదు చేయడానికి బదులుగా ఈ బృహత్కార్యంలో అంతా కలిసి పని చేయాలని నా సూచన.

వరదలవల్ల కష్టపడినా నేను పూనాప్రజలు ప్రేమ పూర్వకంగా యిస్తున్న స్వాగతం నా హృదయాన్ని కదిలించింది. నగరంలో కుప్పలుగా పడివున్న మట్టి చెత్త చెదారంను చూచి బీభత్సకాండం జ్ఞాపకానికొచ్చింది.

డామ్‌లు నిర్మించాలని దేశంలో ఎక్కువగా కోరుతున్నారు. డామ్‌లలో నాకు నమ్మకంలేదు. భారీ వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాలలో వచ్చే వరదలను డామ్‌లు నివారించలేవు. బ్రహ్మపుత్రానది డిబ్రూగర్ పట్టణంలో కొంతభాగాన్ని ముంచి వేస్తున్నది. ప్రధానమైన ప్రవాహాన్ని మనం మళ్లించడం మాత్రమే చేయగలము గైలుమార్గాలు, గట్లూ వేయడాల ద్వారా నదులను పరిమితి పరచడంలో కూడా ప్రమాదముంది" అని ప్రధాని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

వరదలకు గురియైన రాష్ట్రాలకు సహాయం

కేంద్రవిధానం: ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

బెంగుళూరు, జులై 29: మైసూరు, ఆంధ్ర, మద్రాసు, కేరళ, ఒరిస్సా, అస్సాంరాష్ట్రాలలో యిటీవల వచ్చిన అనిదం పూర్వమైన వరదలవల్ల ఏర్పడిన అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వ గిడ్డంగులలో దండిగా బియ్యం, గోధుమల నిల్వలున్నవని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో హామీనిచ్చారు

మణుగు రు 16 ధరచేసే 20 వేల టన్నుల బర్మా బియ్యం మైసూరుకు కేటాయించినట్లు శ్రీ కృష్ణప్ప చెప్పారు.

"వరదలవల్ల దెబ్బతిన్న రాష్ట్రాలను నష్టం వివరాలను పంపవలసిందిగా కేంద్రం కోరింది. ఈ రాష్ట్రాలకు రాయితీ ధరలకు ఆహారధాన్యాలు యివ్వడంవల్ల కేంద్రానికివచ్చే నష్టంతో సహా ఒక్కొక్క రాష్ట్రం (ప్రకృతి ప్రకోపాల నెదుర్కోవడంలో) వరద బాధితులకు ఉచిత సహాయంక్రింద ఖర్చుచేసే మొత్తంలో సగం కేంద్రం భరిస్తుంది. బుడాలంకూడా యిస్తుంది. వివిధ అంశాలక్రింద చేసిన ఉచిత సహాయంలో సగం ఖర్చును గ్రాంటు రూపేణా రాష్ట్రాలు పొందవచ్చని అయితే ఈ సగం ఖర్చు రు 2 కోట్లకు మించరాదని, అంతకు పైబడినఖర్చులో వాల్గిటి మూడుపాళ్లు పొందవచ్చని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు తెలియజేసింది.

వరదలవల్ల దెబ్బతిన్న ప్రభుత్వ రవాణాల్లు, వంతెనలు, నదిగట్ల రిపేరికి చేసిన ఖర్చులో సగం మొత్తాన్ని కేంద్రం గ్రాంటుచేస్తుంది. అయితే ఈ రిపేరి ఖర్చువల్ల రాష్ట్రానికి కొత్తఆస్తులు ఏర్పడకూడదు.

గ్రాంటుచేసినమొత్తాన్ని, రాష్ట్రం యొక్క శాశ్వతనిధిగా దాని అవసరమైనంతవరకు మాత్రమే ఖర్చుకు యివ్వడమవుతుంది.

ఇదంతేకాక వరదల ఫలితంగా ఆ ప్రభుత్వం తప్పనిసరిగా ఖర్చుచేయవలసిన ప్రణాళికా అమలుకు దెబ్బతిన్న విషయంలో, అల్లాంటి రాష్ట్రానికి "అభివృద్ధి బుడాలు" యివ్వబడుతుంది. రాష్ట్రప్రభుత్వానికి వచ్చే రెవన్యూ నష్టంలో కేంద్ర ప్రభుత్వం భాగం పంచుకోదు. రాష్ట్రప్రభుత్వానికి లభించే సమగ్రసహాయం ఆ రాష్ట్రానికి సంభవించిన 'విపత్తు'పై ఆధారపడి వుంటుంది.

కేంద్ర సహాయానికై రాష్ట్రాలు వేచి వుండరాదు. ముందుగా ఖర్చు చేయాలి. వరద బాధితుల సహాయార్థమై పాలంపరరు. 80 లక్షలు కేటాయించాలని మైసూరు ఆర్థిక సలహా సంఘాన్ని కోరింది.

మైసూరుకు యిదివరకు గ్రాంటుగా ఇచ్చిన రు. 2 కోట్లుకాక మరో రు. 2½ కోట్లు గ్రాంటును కేంద్రం యిస్తున్నది. ఈ గ్రాంట్ల ఉద్దేశమైన చిన్ననీటివనరుల పునరుత్పత్తి పథకం అమలు మైసూరులో జయప్రదంగాసాగింది. మైసూరు ఈ పథకాన్ని ముందుకూడా అమలు జరుపుతే కేంద్రం మైసూరుకు సహాయాన్ని పొడగిస్తుంది" అని శ్రీ కృష్ణప్ప చెప్పారు.

వరద బాధితులకు వడ్డీ లేకుండా బుణాలిచ్చేందుకు మైసూర్ రు. 50 లక్షలు కేటాయించిందనీ రాష్ట్ర రెవన్యూ మంత్రి శ్రీ కె. మంజప్ప చెప్పారు.



మీ బిడ్డకు గ్రైమిక్స్ యివ్వండి
గ్రైమిక్స్ బేబీకు విశిష్టత కలదు
—తెలివిగల తల్లి ధర్మమా అని వానికి గ్రైమిక్స్
ఆమె యిచ్చింది అది శ్రేష్ఠమైన గ్రైప్ మిక్స్‌చర్
మీ బిడ్డకు గ్రైమిక్స్ వాడితే కడుపుబ్బరము, విగదీయుట, నొప్పులనుండి శీఘ్రముగా సురక్షితమైన ఉపశమనము చేకూరును.
దంతములు వచ్చునప్పుడు, తల్లి పాలు మాన్పినప్పుడు కూడా,
మీ బిడ్డ అడుతూ పాడుతూ నుండును జ్ఞాపకముంచుకొనండి
గ్రైమిక్స్ మీ బిడ్డకు ఆరోగ్యమునిచ్చును.
ఫేనాక్స్, బర్నాల్ తయారుచేయు Boots బూట్స్‌వారి శ్రేష్ఠమైన తయారు
Grymix
FOR BABIES AND YOUNG CHILDREN
TEL
NATIONAL-BG-261

అల్యూమినం పరిశ్రమ

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సలహా

రాజమండ్రి, జూలై 30 కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేట ఉదయం కొన్ని గంటలు రాజమండ్రిని దర్శించారు. రాజ్యసభ సభ్యుడు డా॥ కె. యల్. నరసింహారావు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పలమూరి పోతరాజు, వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ కవతరి రామమోహనరావు, శ్రీ వాకా అప్పలస్వామి, శ్రీ రవణం శ్రీరాములు ప్రభృతులు వారికి స్వాగతమిచ్చారు.

అల్యూమినియం పరిశ్రమ యజమానుల సంఘంవారు ఉపహారం విందు చేశారు. ఆ సంఘాధ్యక్షులు శ్రీ పలమూరి పోతరాజు ఉన్నుడ మద్రాసు రాష్ట్రంలో ఈ గ్రూపరిశ్రమకు ఎక్సయిజు సుంకం తగ్గింపు చేయించి శ్రీ గోపాలరెడ్డి మహోపకారం చేశారన్నారు. ఇక్కడ శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ 30వ నుంచీ దినదినాభివృద్ధి చెందుతూ రాజమండ్రిలో అర్థశతాబ్దంగా నలచివున్న ఈ పరిశ్రమమీద అధారపడే సిబ్బందీ ఒక సంఘం స్థాపించుని, ఆ సంఘంద్వారా తమ సభ్యుల గృహనిర్మాణానికి సహాయం కేంద్రం నుంచి పొందాలని సలహా యిచ్చారు.

(స్వ. వి)

యాలక్కాయ, లవంగము
తాంబూలములకు
యిప్పుడు అక్కరలేదు
రూచి
RUCH
సుగంధ ద్రవ్య సముదాయము
అన్ని కిరాణాకొట్లలో దొరకును
కిళ్ళీకొట్లలో వాడబడుచున్నది
నానాకాస్మటిక్సు, విజయవాడ-2
VARIETY S

రాష్ట్రపతుల బియ్యం సిలవకు గిడ్డంగులు

వర్తకులకు దక్షిణరైల్వే మేనేజరు శ్రీ సింగ్ సలహా

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జులై 28 దక్షిణభారత రైల్వే మేనేజరు శ్రీ హెచ్. డి. సింగ్ ఇక్కడ చూట్లాడుతూ రైళ్లు సకాలంలో నడిపిందడానికి తాము చేస్తున్న కృషిని వివరిస్తూ అంగుళాలో తమ సాధక బాధకాలను వివరించారు. బియ్యం "లోడింగ్" విషయంలో మిల్లర్ల సమస్యను తాము పరిశీలిస్తున్నామన్నారు. ధాన్యం నిల్వలకు గిడ్డంగి సౌకర్యాలు విస్తరిస్తే పంటలకాలంలో ఈ బియ్యపు రద్దీ వుండదని వర్తకులకు సలహా చెప్పారు.

కాకినాడటవున్ రైల్వే స్టేషన్ పక్కన కొత్త నిర్మాణం జరుగుతుందని శ్రీ సింగ్ వాగ్దానం చేశారు. కాకినాడమీదుగా రైలుమార్గం తరలింపుసమస్య ఉన్నతి స్థాయిలో చర్చించాలని అందులో పార్లమెంటుసభ్యులు శ్రీ మొసలికంటి తిరుమలరావు ప్రయత్నాలు తప్పక ఫలించగలవని తాము ఆశిస్తున్నామని కూడా అన్నారు.

విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పి. ఎస్. పరమేశ్వరన్, నిర్మాణాల చీఫ్ ఇంజనీరు శ్రీ జి. పి. వారియర్ కూడా శ్రీ సింగువెంట వచ్చారు. వీరికి తూర్పు గోదావరిజిల్లా, పట్టణ రైల్వే ప్రయాణీకుల సంఘాన్నుతులు శ్రీ సుంకర అప్పారావు కార్యదర్శి శ్రీ కృష్ణాజీ, పి. కృష్ణమూర్తి ప్రభృతులు స్వాగతమిచ్చారు.

వీరి రాక సందర్భంలో జరిగిన సభలో రైల్వే ఉద్యోగులకు వివిధ వాణిజ్య సంస్థలు విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు. కాకినాడ వర్తక సంఘంతరపున శ్రీ పైడా వెంకట నారాయణ (ఎం ఎల్ సి) కాకినాడ మీదుగా ప్రధాన రైలుమార్గం తరలింపు, కాకినాడ-కోటిపల్లి రైలుమార్గం పునరుద్ధరణ, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలుకు సరాసరి కాకినాడ బోగీ ఏర్పాటును కోరుతూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు. నీషనరీ ప్రావిజన్స్ వర్తక సంఘం తరపున శ్రీ వి. యన్. శ్రేష్ఠి, రైస్ మిల్లర్ల సంఘంవారు, బంగారు వర్తక సంఘం తరపున శ్రీ పట్నాల చిట్టయ్య విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ మొసలికంటి తిరుమలరావు శ్రీ సింగుతో కాకినాడమీదుగా ప్రధాన రైలుమార్గం తరలించడానికి తాను చిరకాలంగా చేస్తున్న కృషిని వివరించారు. ఇప్పటికైనా రాకపోకల వేళలవలన ఆంధ్రప్రదేశ్‌కానికి సంభవిస్తున్న అసౌకర్యాలు చెప్పారు.

శ్రీ తిరుమలరావు, పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ సుంకర అప్పారావు, శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిల్లాప్రగడ రామచంద్రరావు ప్రభృతులు రైల్వే ఉన్నతాధికారులతో కాకినాడలోను రైల్వే నేపను, రేవు రైల్వే నేపను, పడకుల షెడ్డు, నగర పరిసరాలు చూపారు. రైల్వే అధికారులు రైల్వే వసతులు సమకూర్చడంలో పట్టణం ప్రాముఖ్యాన్ని గుర్తించనందుకు అసంతృప్తి వెల్లడించారు.

బహిరంగ సమావేశానికి శ్రీ మొసలికంటి తిరుమలరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ రైల్వే ఉన్నతోద్యోగులకు స్వాగతం చెప్పారు. జిల్లా ప్రయాణీకుల సంఘంవారు టవున్ రైల్వేసేవన్‌వద్ద వోవర్ బ్రిడ్జి నిర్మాణానికి విజ్ఞప్తిచేశారు. విందు అనంతరం శ్రీ సింగ్ వివేకానందమూర్తి వందన సమర్పణ చేశారు.

ఢిల్లీని 'ఎ' తరగతి చేసినందుకు హర్షం

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రకటన

న్యూఢిల్లీ, జులై 28 ఢిల్లీని 'ఎ' తరగతి నగరముగా, ఆగ్రా, వారణాశిలను 'బి' తరగతి నగరాలుగా, దేశంలోని మరి 26 పట్టణాలను 'సి' తరగతి క్రింద చేర్చుతూ ప్రభుత్వం చేసిన నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య తనహర్షం వెలిబుచ్చింది.

అదేవిధంగా మరికొన్ని నగరాల గ్రేడు పెంచాలనే కోరికను లక్ష్యపెట్టలేదని, ప్రభుత్వం మా విషయాన్ని పునఃపరిశీలించి ఆనగరాలు స్థాయిపెంచాలని ఈ సమాఖ్య ఈ సందర్భంలో పేర్కొన్నది.

ధరల పెంపుదలను అరికట్టాలని కూడా కోరారు.

స్వదేశీమంత్రానే దేశక్షేమ దృష్టి

బందరు కాంగ్రెసు కార్యకర్తలకు రఘురామయ్య విజ్ఞప్తి

బందరు, జులై 28 భారత ఉపరక్షణమంత్రి శ్రీ కొత్తి రఘురామయ్య నిన్న సాయంకాలం కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ "నా వల్లనే కాంగ్రెసుకు గౌరవం లభించిందనే విధానాలన" విడనాడాలనివిజ్ఞప్తి చేశారు. కాంగ్రెసును మనం ప్రతికించలేదని, కాంగ్రెసువల్లనే మనం బ్రతుకుతున్నామనేది గుర్తించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు రావడం, అవి సద్గుకుపోవడం సహజమే నన్నారు. స్వదేశీమే కాక, దేశక్షేమం దృష్ట్యా విభేదాలు మరిచిపోవాలని, పరదేశీయుల స్వంతబలంతో కాక, మనలోని చీలికలతో ఎల్పడన బలహీనతను అధారంగాతీసుకొని మనను వోడించినట్లు మనచరిత్ర చెబుతున్నదని వివరించారు.

కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మేకా రంగయ్యప్పారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు డా॥ గాళ్లపల్లి అచ్యుతరామయ్య మంత్రికి స్వాగతం చెప్పారు. పట్టణ కాంగ్రెసుకార్యదర్శి శ్రీ కాకర్ల మూడి సత్యనారాయణ, వడ్డి రంగారావు, ఆంధ్ర మోటారు యూనియన్ కాంగ్రెసు తరపున శ్రీ చాపరాల బ్రహ్మానందరావు ప్రభృతులు పుష్పహారాలు సమర్పించారు.

శ్రీ రఘురామయ్య తమ ప్రసంగం ప్రారంభిస్తూ కార్యకర్తలసభలో పాల్గొనడంకొంతభయంగావుంటుందని, కారణం త్యాగాలు చేసిన అనేకమందితో ఏ త్యాగంచేయని తనవంటివారు ప్రసంగించడమేనని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని, కార్యకర్తలు ప్రజల్లో విరివిగా ప్రచారం చేసి కాంగ్రెసును గెలిపించాలన్నారు.

చైనా ఏ సమయంలో ఎలా ప్రవర్తిస్తుందో తెలియదని, రష్యా చైనాల మధ్య విభేదాలు రావచ్చునని, అప్పుడు భారత కమ్యూనిస్టులు చీలికలు తప్పవనికూడా శ్రీ రఘురామయ్య అన్నారు.

శ్రీ కాకర్ల మూడ సత్యనారాయణ వందనసమర్పణతో సమావేశంముగిసింది.

కొలంబో, జులై 28 రిపబ్లికన్ సమూనాలో రాజ్యాంగాన్ని సవరించేందుకు(మార్చేందుకు)గాను జాయింట్ సెలెక్టు కమిటీని నియమించడానికి ప్రతిపాదించబడిన అధికార తీర్మానాన్ని శ్రీలంక ప్రతినిధులసభ గత రాత్రి ఆమోదించింది.

నదీజలాల సమస్య:

"ప్రభుత్వ విధానంలో మార్పుండబోదు"

శ్రీ అలూరి పునరుద్ఘాటన; వివాదంవల్ల ప్రాజెక్టులకు అంతరాయం కలుగుతోందని శ్రీ రంగారెడ్డి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జులై 28

అంతర్రాష్ట్రీయ నదీజలాల తగాదావిషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానంలో మార్పేమీ ఉండదని, రాష్ట్ర ఉభయసభలూ చేసిన తీర్మానాలను కేంద్రానికి పంపామని ఇంతవరకు సమాధానమేమీ రాలేదని నేడు శాసనమండలిలో రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు పునరుద్ఘాటించారు.

ఒకప్రశ్నకు సమాధానమిస్తూ, గత జనవరి నెలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తదితర మంత్రులు కేంద్ర ఇరిగేషన్ మంత్రులను కలుసుకొని రాష్ట్రప్రభుత్వ విధానాన్ని వివులంగా తెలియచెప్పడం జరిగిందని శ్రీ అల్లూరి తెలియజేశారు.

అయితే యింతవరకు కేంద్రప్రభుత్వం ఏనిర్ణయమూ తీసుకొనలేదని స్పష్టమవుతోందన్నారు.

1951 నదీజలాల ఒప్పందం తిరగతోడటాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభలు వ్యతిరేకిస్తుండగా, మైసూరు మహారాష్ట్ర శాసనసభలు ఒప్పందాన్ని తిరిగి పరిశీలించాలని పట్టబడుతున్నాయని, కేంద్రం ఈ రెండవ వాదానికి లొంగిపోతున్నట్లు కనిపిస్తోందని ఒక సభ్యుడు తమ అభిప్రాయాన్ని వెల్లడించగా ఈ విషయంలో మంత్రి అభిప్రాయ మేమిటో తెలుసుకొనగోరతున్నానని ఆ సభ్యుడు కోరారు.

శ్రీ అల్లూరి సమాధానమిస్తూ ఈవ్యవహారంలో మంచిచెడ్డలేమిటో కేంద్రం యింకా తన అభిప్రాయాన్ని వెల్లడించలేదని, అంతేగాక, ఎక్కడో కొన్ని చోట్లతప్ప తక్కినవారందరూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవిధానం సంతృప్తికరంగానే వున్నట్లు ప్రకటిస్తున్నారని తెలియజేశారు.

"తగాదావల్ల ప్రాజక్టులకు ఆటంకం"

అంతర్రాష్ట్రీయతగాదావల్లఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాజక్టులపనికి అంతరాయం కలుగుతోందని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేటి రాత్రి శాసనమండలిలో తెలియజేశారు.

గవర్నరు ప్రసంగానికి అభినందన తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ, వివిధప్రాజక్టులను నిర్మించాలని పలువురు సభ్యుల అభ్యర్థనను ప్రస్తావించి, అట్టిప్రాజక్టుల అవసరాన్ని ప్రభుత్వం గుర్తించినదనీ, ఈ విషయంలో శీఘ్రమే చేయకుండా కృషి చేస్తోందని శ్రీ రంగారెడ్డి తెలియజేశారు. అయితే నదీజలాల తగాదాలవల్ల ప్రాజక్టులపని పథకాన్నమనుసరించి ఆలస్యతిని కొనసాగలేకపోతున్నదని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు.

బాపట్లలో కొత్త ఇండ్ల పన్నులు

కోర్టువారిచే వసూలు నిలుపుదల

బాపట్ల, జులై 27 శ్రీ బి. నారాయణరావు అధ్యక్షతన ఈమధ్యను ఏర్పడిన పన్నుచెల్లింపుదార్ల సంఘం వారు బాపట్ల పురపాలక సంఘంలో ఆస్తి పన్నులను మార్పు చేయడం చట్టవిరుద్ధమని, ఈ పన్నులను పురపాలక సంఘంవారు వసూలు చేయకుండా నిలుపుచేయాని జిల్లా మునసబుకోర్టులో దావా దాఖలుచేయగా ఎక్స్‌పార్టీ ఇంజెక్షను జారీఅయింది. ఈ పన్ను మార్పు వ్యవహారంలో ఇంక ఎలాంటి చర్య తీసుకొనకుండా తాత్కాలిక ఇంజెక్షను కూడా జిల్లా మునసబు శ్రీ ఆర్. సుందరరాజారావు ఇచ్చారు.

ఈ ఉత్తరువును వివరించుమంటూ బాపట్ల పురపాలక సంఘం వారు ఒక అర్జీని తీసుకురాగా పన్నుచెల్లింపుదార్ల సంఘం దానిని ప్రతిఘటించింది. దీనిమీద వాదనలు సమాప్తమైనాయి. తీర్పు వాయిదాపడింది.

పన్నుల వ్యవహారంలో మరికొన్ని చర్యలు తీసుకొనడానికి అనువుగా పురపాలకసంఘంవారు మరొక అర్జీ దాఖలు చేశారు. దీనిమీద వాదనలు ఈడు జరగనున్నాయి.

జిల్లా మునసబుకోర్టు ఉత్తరువు ఖలితంగా పురపాలక సంఘం పన్నులు వసూలు చేయకుండా నిలుపుచేయబడింది. మార్పుచేసిన పన్నులమీద వస్తున్న అప్పీళ్ళను కూడా అది స్వీకరించడంలేదు. కోర్టు ఉత్తరువుల ఫలితంగా మార్పు చేసిన పన్నుల విషయమై పురపాలక సంఘం ఏమీ చేయడానికి వీలులేని పరిస్థితులు ఏర్పడాయి. ఈ క్లిష్ట పరిస్థితులు మరికొంతకాలం సాగితే బాపట్ల పురపాలక సంస్థంపై పోగలదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కోర్టు ఉత్తరువుల కోసం ఎదురు చూస్తున్నారు.

అనంతపురంలో శృంగేరి స్వాములు

అనంతపురము, జులై 24 జగద్గురు శ్రీ శృంగేరి స్వాములవారు కడనజిల్లా నుండి ఇక్కడకు విచ్చేశారు. శ్రీయుతులు డి. డి. శ్రీనివాసరావు, పాణ్యం వెంకటరమణశాస్త్రి, యస్. అదినారాయణరావు, యన్. రామారావు, గుంటూరు సుబ్బరాయుడు, మేదా రామయ్య సుబ్బయ్య ప్రభృతులు ఎదురెగి వారికి స్వాగతమిచ్చారు.

శ్రీ మేదా రామయ్య సుబ్బయ్య శ్రీ వారికి పాదపూజ జరిపారు. శ్రీ కాశీ విశ్వేశ్వరాలయంలో భక్తులకు తీర్థప్రసాదాలు అనుగ్రహింపబడిన తర్వాత వారు ఇచటనుండి మడకశిర తాలూకాకు వెళ్లారు. (స్వ వి)

మైసూరులో 83 మంది మృతి

వరదలవల్ల నష్టం

మంత్రి మంజప్పనివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బెంగుళూరు, జూలై 28 "రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో వరదల ప్రభావంలో 83 మంది మరణించారు. వేలసంఖ్యలో పశువులు చనిపోయాయి. 11 వేల ఇళ్లు కూలడమో లేక దెబ్బతినడమో జరిగింది. పైర్లకు విపరీత నష్టమే కాకుండా 10 వేల ఎకరాల వ్యవసాయ పొలాలు దెబ్బతిన్నవి. ప్రజల ఆస్తిపాస్తులకు గణనీయ నష్టం సంభవించింది" అని మైసూరు రెవెన్యూమంత్రి శ్రీ కె. మంజప్ప నేడు రాష్ట్ర శాసనసభలో తెల్పారు.

మైసూరు, మాండ్య, హాసన్, ఉత్తర కెనరా, చిక్‌మంగుళూరు, కూర్గు, ధార్వార్, బిజాపూర్, షిమోగా, బెల్గాం జిల్లాలలో వరదలవల్ల కల్గిన నష్టంపై ప్రత్యేక గేర్మానాన్ని రెవెన్యూమంత్రి ప్రతిపాదించారు. ప్రభుత్వం నేటివరకు తీసుకున్న సహాయ చర్యలను వివరించారు. బడ్జెట్‌లో చేసిన నూనూల కేటాయింపు రు 170000 కాక మైసూర్ బెల్గాం డివిజన్‌లకు (వరద బాధితులకు తాత్కాలికంగా సహాయం చేయడానికి) రు 50 వేలు కేటాయించారు. వరదలవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో చౌకధరగుడ్డాలు తెరవాలని, ఆర్థికమైన సందర్భాలలో వ్యవసాయ దారులకు ఉచితంగా భాగ్యం, ఎరువులు యిచ్చామని మంత్రి శ్రీ మంజప్ప తెల్పారు.

భారతీయసైనిక, సైమానిక దళాలు, భారత రెడ్ క్రాస్ సంఘం, ప్రజా సంస్థలు, దయా స్వభావులు చేసిన సహాయానికి రెవెన్యూ మంత్రి ధన్యవాదాలర్పించారు.

ఉపాధ్యాయులకు త్రివిధ సౌకర్య పథకం

ఖరారవుతోందని విద్యామంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29 మెదక్ జిల్లాలో చౌట్కూర్ గ్రామానికి రెండు మైళ్ళదూరంలో ఒకవంతెన నిర్మాణానికి బ్రహ్మాస్త్రప్రణాళిక మొదటిదశలో రు 125 వేలు కేటాయించ దలచినట్లు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శాసనసభలో శ్రీ బస్వాగౌడ్ ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

శ్రీ గోపాలకృష్ణయ్య ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు జవాబుచెబుతూ భారతప్రభుత్వం సూచించిన త్రివిధోపయోగి పథకాన్ని ఉపాధ్యాయులకు వింధన, (ఫ్రావిడెంటుఫండు, ఫీమా) రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్నదన్నారు.

తెలంగాణా ప్రాంతంలో విద్యా సెస్సు విధించే ప్రతిపాదన ఏదీ యిప్పుడు ఆలోచనలోలేదని మంత్రి ప్రకటించారు.

వ్యవసాయ కార్మిక శాఖ మంత్రి శ్రీ సూకలరామారావు చంద్రారెడ్డి, శ్రీ రామిరెడ్డి అడిగిన ఒకప్రశ్నకు సమాధానంయిస్తూ భారతప్రభుత్వం రసాయనిక ఎరువులను తగినంత మొత్తాల్లో సుంగుగా కేటాయించి విడుదలచేస్తే కొనాటిని సమయానికి సప్లయిచేసే వీలుంటుందనీ, అట్లాచేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని వత్తిడిచేస్తున్నదనీ తెలియజేశారు. ఈ ఎరువుల్ని శీఘ్రంగా అందేటట్లు, సింధ్రీకి, నుద్రాసుకు అధికారులను పంపటంకూడా జరిగిందని ఆయన చెప్పారు.

కాంగోకు భారత్ అదనపు సేనలు పంపలేనిస్థితి

ఒకటిరెండు రోజుల్లో తుది నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 28 టునీసియా సేనలు కాంగోనుంచి స్వదేశానికి వెళ్ళిపోయినందున కాంగోకు మరికొన్ని సైన్యాలు పంపించవలసిందిగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ చేసిన అభ్యర్థనను పాటించడానికి భారత ప్రభుత్వం తటపటాయిస్తున్నది. ఏమైనా ఒకటి రెండు రోజులలో తుది నిర్ణయం చెయ్యగలదు.

సరిహద్దు పరిస్థితి దృష్ట్యా ఇది చాలా చిక్కు సమస్య అని అధికారవర్గాలవారు అంటున్నారు.

అదనంగా 500 మంది సైనికులను పంపవలసిందని భారతీయ సమితి కోరింది.

లియోపాల్డ్‌విల్లేలోని భారతీయ ఛారిడి ఎపయర్స్ సమితి కార్యాలయ ప్రతినిధి శ్రీ మాక్స్ విన్నర్‌తో అదనపుసేనల సంగతి సంప్రదిస్తున్నట్లు కాంగో రాజధాని నుంచి వార్తలు చేరింది.

హామర్‌షెల్డ్‌కు గిజెంగా నిరసన

లియోపాల్‌విల్లే, జులై 28 — కాంగోలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చెయ్యడం విషయమై చర్చకు పార్లమెంటు సమావేశం జరుగుతున్న లోగానియంలో తీసుకొన్న రక్షణ చర్యలు స్టాన్లీవిల్లే ప్రతినిధివర్గానికి, ఐక్యరాజ్యసమితికి మధ్య తీసుకోబడిన ఒప్పందానికి విరుద్ధంగా వున్నదని ఓరియంటేల్ ప్రధాని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌కు ఫిర్యాదు చేశారు.

ఒప్పందంలో వున్నట్లు పార్లమెంటు సమావేశానికి రెండురోజుల ముందు కాంగోలో సైన్యాన్ని విరాయుధం చెయ్యలేదని, మైగావారు పార్లమెంటు చుట్టుపట్ల విచ్చలవిడిగా తిరుగుతున్నారని ఆయన నిరసనపత్రంలో పేర్కొన్నారు.

కసవుబూ ఆమోదించని ప్రభుత్వాన్ని తానూ ఆమోదించనని కాంగో సేనాని శ్రీ మొబుటూ సూచించారు.

రాష్ట్రపతికి రష్యా అధ్యక్షుడి సందేశం

మాస్కో, జులై 28 సుప్రీం సోవియటు ప్రిసీడియమ్ అధ్యక్షుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్‌నేవ్ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ త్వరలో ఆరోగ్య వంతులై రాజ్యవ్యవహారాలను చూసుకోవాలని ప్రిసీడియమ్ తరపున తమ తరపున కోరుతూ తంతి పంపించారు.

సహకార సేద్యంవల్ల వ్యవసాయం పాడు

మెదక్ సభలో రంగా హెచ్చరిక

హైదరాబాదు, జులై 27: స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా ఇక్కడి 90 మైళ్లదూరంలోని మెదక్‌లో జరిగిన బహిరంగ సభలో మంగళవారం ఉపన్యసిస్తూ గాంధీజీఆశయాలకు కాంగ్రెసు తిలోదకాలిచ్చిందన్నారు. సహకారసేద్యాన్ని ప్రజలమీద బలవంతాన రుద్ది, రైతుల ఉత్సాహాన్ని నశింపజేసి, మొత్తం వ్యవసాయిక వ్యవస్థను ధ్వంసంచేయ జూస్తున్నదని ఆరోపించారు. సహకార సేద్యంవల్ల ఉత్పత్తివ్యయం విపరీతంగా పెరిగిపోగలదని, ఉత్పత్తికూడా పూర్తిగా పడిపోగలదని, రైతులకు భూములు మీద ఆస్తి హక్కులు కూడా పోగలవంటూ ఇవన్నీ రాజ్యాంగ విరుద్ధంగా జరుగుతున్నాయని వివరించారు. నిజమైన స్వరాజ్యం కావాలంటే వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర పార్టీని ప్రజలు బలపరచుకోవలసి వుంటుందన్నారు.

ఖాసా సంస్మరణార్థం క్లబ్బు, గ్రంథాలయం

నిధి వసూలుకు ఏర్పాటు

విజయవాడ, జులై 28. స్వరాజ్య స్వవస్థాపకులు సంపాదకులు అయిన శ్రీ॥ శ్రీ ఖాసా సుబ్బారావు స్మారకార్థం, ఒక ప్రెస్‌క్లబ్బును, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయటానికి నిధిని వసూలు చేయాలని విజయవాడపట్నంలోని పత్రికాసంపాదకులు, తెదితర పుర ప్రముఖులు ఇటీవల జరిపిన ఒక సమావేశంలో నిర్ణయించారు.

ఈ ప్రెస్ క్లబ్బును, గ్రంథాలయాన్ని నెలకొల్పటానికి తీసుకొనవలసిన చర్యలను సూచించేందుకు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షులుగా వివిధ ప్రతినిధులతో ఒక సంఘంగూడా ఏర్పాటైంది. ఈ సంఘ సభ్యుల్లో శ్రీయుతులు నార్ల వెంకటేశ్వరరావు (పార్లమెంటు సభ్యుడు), నీలంరాజు వెంకటశేషయ్య, నాగిశెట్టి గోపాలకృష్ణయ్య (శాసనసభ్యులు), కొట్రగడ్డ రాజగోపాలరావు డా॥ శ్రీమతి కె. అచ్చమాంబ (పార్లమెంటు సభ్యురాలు) ఉన్నారు.

ఈ నిధిని సేకరించటంలో అభిమానులందరు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పత్రికా రచయితలు హృదయపూర్వకంగా సహకరించవలసినదిగా ఖాసా సుబ్బారావు స్మారకనిధి సంఘం కన్వీనర్ డా॥ ప్రకాశచంద్రతిలపథి, విజ్ఞప్తి చేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం రు 100, డా॥ అచ్చమాంబ రు 200, డా॥ తిలపథి రు 100 యీ నిధికి విరాళా లిచ్చారు.

సహకార సంస్థల ద్వారా తక్కావీబుణాల పంపిణీ

అవకాశాల పరిశీలనకు కేంద్రం చే 12 మందితో ఉపసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 28 సహకార సంస్థల ద్వారా రైతులకు తక్కావీ బుణాలు మంజూరుచేసే విషయాన్ని పరిశీలించటానికి కేంద్రప్రభుత్వం 12 మంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది. ప్రణాళికా సంఘం సలహాదారు శ్రీ బి. పి. పాటిల్ ఈ సంఘానికి అధ్యక్షుడుగా ఉంటారు. వివిధ రాష్ట్రాలలో తక్కావీబుణాల మంజూరు విషయంలో ప్రస్తుతం ఉన్న ఏర్పాట్లను పరిశీలించి ఈ బుణాల మంజూరును సహకార సంఘాలద్వారా చేయించే విషయంలో సలహాలు ఇవ్వవలసిందని ఈ సంఘాన్ని ప్రభుత్వం కోరింది. ఈ సంర్భంగా సహకార సంఘాల వ్యవస్థను పరిశీలించి అవసరమైన మార్పులను సూచించమని కూడా సంఘాన్ని ప్రభుత్వం కోరింది.

ఈ కార్యక్రమానికి పూనుకున్న సహకారసంఘాలకుసబ్సిడీ లేక హామీ ఇచ్చే విషయాన్ని కూడ పరిశీలిస్తాను.

తక్కావీబుణాలు తదితర సహాయాలను సహకార సంస్థలద్వారా చేసే పక్షంలో రైతులను గ్రామ సహకార సంస్థలవైపు ఆకర్షించవచ్చని జాతీయ అభివృద్ధిమండలి ఉద్దేశ్యం.

ఈ దృష్టితో రైతులకు చేసే సహాయాన్ని అంతా సాధారణంగా సహకార సంస్థల ద్వారానే చేయాలని కేంద్రం 1959 లో రాష్ట్రాలకు సూచించింది. కొన్ని రాష్ట్రాలు కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో ఈ సలహానుపాటించినా ఈ విషయంలో ఇంతవరకు అభివృద్ధి అంతగా జరగలేదు.

గొట్టరిజర్వాయరు

ప్రణాళికాసంఘం ఇంకా ఆమోదం తెల్పనేలేదు

హైదరాబాద్, జులై 28 గొట్టపట్టి రిజర్వాయరు నిర్మాణాన్ని తలపెట్టిన వంశధారప్రాజక్టుకు, కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘంనుంచిగాని, ప్రణాళికా సంఘంనుంచిగానియింతవరకు ఆమోదం లభించలేదని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు శాసనమండలిలో వెల్లడించారు.

సాధ్యమైనంత త్వరలో యీ ప్రాజెక్టుకు ఆమోదం లభించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యయోధుల సమావేశం

కలకత్తా, జులై 27 స్వాతంత్ర్య యోధుల ప్రథమ సమావేశం ఢిల్లీలో సెప్టెంబరు 2, 3, తేదీలలో జరుగుతుందని శ్రీ సామంతిన్లా ప్రకటించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధులకు చేస్తున్న సహాయాన్ని ధర్మంగా భావించరాదనీ అది ప్రభుత్వ విధి నిర్వహణలో భాగం కావాలనీ అదే సమావేశం లక్ష్యమనీ తెలిపారు.

తెండరు నోటీసు

1 యీ దిగువ కనుపరచిన పనులకు సీలువేసిన టెండర్లు శ్రీ త్యాళ్ళూరు పంచాయితి సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే వారి ఆఫీసునందు 16-8-61 వ తేదీన సాయంత్రము 4 గంటలకు తీసుకొనబడి అదేరోజున సాయంకాలము 5 గంటలకు తెరవబడును.

2 టెండరు షెడ్యూలు ఖరీదు సత్తెనపల్లి సబ్ ట్రెజరీలో త్యాళ్ళూరు పంచాయితి సమితి సాధారణ కాతాకు చెల్లించి సమితి కార్యాలయమందు, సదరు చలానా దాఖలు పరుచుకొని షెడ్యూలును పొందవచ్చును ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు టెండరుతోటి పంపుకొనవలయును

(సం) డి. రంగారావు,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు

వరుస సం	పనియొక్క పేరు	విలువము	దరావత్తు టెండరు ముందు	సొమ్ము టెండరు తర్వాత	షెడ్యూలు ఖరీదు	నిర్మితి కాలము
			రు॥పై	రు॥పై	రు॥పై	
1.	త్యాళ్ళూరులో కృత్రిమ గర్భధారణ కేంద్ర గృహము కట్టుట—రు 6000/-	Ls 150-00	150-00	5-10	7	నెలలు
2	త్యాళ్ళూరులో విస్తరణాధికారికి, పశుసంవర్ధక శాఖవారికి కలిపి ఒక వసతి గృహము కట్టుట—రు 12,600/-	Ls 315-00	315-00	5-10	—DO—	
3	త్యాళ్ళూరులో బి. డి. ఐ. గారి వసతి గృహమునకు వెనుకతట్టు ప్రహరిగోడ కట్టుట—రు 700/-	Ls 17-50	17-50	5-10	—DO—	
4	త్యాళ్ళూరులో విస్తరణాధికారిగారి వసతి గృహమునకు వెనుకతట్టు 'A' బ్లాకునకు ప్రహరి గోడ కట్టుట—రు 1230/-	Ls 30-75	30-75	5-10	—DO—	
5	త్యాళ్ళూరులో విస్తరణాధికారిగారి వసతి గృహమునకు 'బి' బ్లాకునకు వెనుకతట్టు ప్రహరి గోడ కట్టుట—రు 1200/-	Ls 30-00	30-00	5-10	—DO—	
6	త్యాళ్ళూరులో విస్తరణాధికారిగారి వసతి గృహమునకు 'సి' బ్లాకునకు వెనుకతట్టు ప్రహరి గోడ కట్టుట—రు 1430/-	Ls 35-75	35-75	5-10	—DO—	
7	అత్తలూరులో మెడికల్ ఆఫీసరుగారికి ఒక వసతి గృహము కట్టుట—10,000/-	Ls 250-00	250-00	5-10	—DO—	
8	అత్తలూరులో హెల్త్ యిన్‌స్ప

అల్జీరియా చర్చల్లో కీలక ప్రతిష్టంభన

సహారా భవిష్యత్తుపై వేచి

జెనీవా, జులై 29:

సహారాపై సార్వభౌమాధికారం విషయంలో ఫ్రెంచి ప్రతినిధి వర్గం మొండివైఖరి నవలంబించినందున లూగ్రిన్‌లో జరుగుతుండిన ఫ్రెంచి-అల్జీరియా శాంతి సంప్రతింపులు నిలిపివేయబడినట్లే అని అల్జీరియా జాతీయవాదుల ప్రతినిధులవర్గం ప్రతినిధి శ్రీ యం. ఆర్. మాలెక్ నేడిక్కడ చెప్పాగు.

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ మాలెక్ యిలా చెప్పారు: "స్వతంత్ర అల్జీరియా ఏర్పడినప్పుడు మాత్రమే సహారా సమస్యను చర్చిస్తామని ఫ్రెంచి ప్రతినిధివర్గం స్పష్టపరచింది. అనగా స్వతంత్ర అల్జీరియాలో, విడిగా నాలుగోవాళ్లి భాగమైన సహారా వుండవని అర్థము. ఇందువల్లనే మా సంప్రతింపులు విఫలమైనవి. కనుక సంప్రతింపులు జరపవలసినంగా అల్జీరియా ప్రతినిధి వర్గం కోరేట్లు చేసింది. అల్జీరియాకు స్వయం నిర్ణయాధికారాన్ని పరిమితం చేయాలనే న్యాయవిరుద్ధమైన ఫ్రెంచివైఖరిని మా ప్రతినిధివర్గం ప్రతిఘటించింది. ఉత్తర అల్జీరియాకుమాత్రమే స్వయం నిర్ణయాధికారంయిచ్చి, దక్షిణప్రాంతంలోని అల్జీరియనులను మినహాయించాలని ఫ్రెంచివైఖరి.

మేము అల్జీరియా శాస్త్రీయ సమగ్రతను సూత్రాన్ని పురస్కరించుకుంటే కాకుండా, అల్జీరియా సార్వభౌమాధికారము, ఫ్రెంచి-అల్జీరియాలమధ్య భవిష్యత్ సహకార సమస్యలను లంకించాలని ప్రతిపాదించాము.

సహారాపై ఫ్రెంచి సార్వభౌమాధికారానికి లోబడివుండే విధంగా, సహారా సంపదలను (నూనెవగైరాలు) ఉపయోగించుకు నేందుకు ఫ్రెంచి ప్రతినిధి వర్గం ఒకపథకాన్ని సమర్పించింది. సహారాను ఆనుకొనివున్న రాజ్యంగా సహారాసంపదలను తీసుకుపోయేందుకు మార్గంగావున్న జోనాల్జీరియాలో, ఈవిషయమై చర్చించేందుకు ఫ్రెంచి ప్రతినిధివర్గం సంతోషంగావుంది.

సహారాపై రాజకీయ సార్వభౌమాధికార సమస్యను వాయిదా వేయ్యాలని ఫ్రెంచి యిష్టమైనట్లు కనపడుతుంది. గనుక చర్చలు కొనసాగించటం నిష్ప్రయోజనం.

ఫ్రెంచి ఆరోపణ

ఎవియన్ ఫ్రెంచి అల్ప్స్, జులై 29: సహారాకు సంబంధించిన తమ కోర్కెల విషయంలో వెంటనే సంతృప్తి కలిగించకుంటే, తిక్కన అంశాలను పరిశీలించమంటూ అల్జీరియా ప్రతినిధివర్గం తమ పనుకటి ఒప్పందాన్ని ఉల్లంఘించింది. అని ఫ్రెంచి ప్రతినిధి నేడు ఆరోపించారు

అల్జీరియా యుద్ధ నివారణ కుద్దేశించిన ఈ సంప్రతింపులు 8 దినాలక్రితమే తిరిగి ప్రారంభించబడినవి.

పౌను పరపతి కాపాడేయత్నం

200 కోట డాలర్లివ్వాలని ద్రవ్యనిధికి బ్రిటన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, జులై 29: పౌను పరపతి నిలబెట్టేనిమిత్తం 200 కోట్ల డాలర్లు సహాయం చేయవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వం అంతర్జాతీయ ద్రవ్యనిధిని అడిగింది.

ఈ వార్త కేవలం ఊహాగానమని లండన్‌లో బ్రిటిష్ ఖజానా శాఖ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు.

బొంబాయి, జులై 28: 50,000 మోతాదుల పోలియో టీకాల మందు కెనడానుండి నేడిక్కడకు వచ్చింది. భారత వైద్యసంస్థ డైరెక్టరెట్ జనరల్ అభ్యర్థనపై కెనడా ఈమందు పంపింది.

పోచంపాడుకు కావలసినదానికంటే 51 కిపూర్వమే కేటాయింపైంది

ప్రాజెక్టు పూర్వోత్తరాలు: రాష్ట్ర శాసనసభలో పి. డబ్ల్యు. డి. మంత్రి వివరణ

హైదరాబాదు, జులై 29: పోచంపాడు ప్రాజెక్టుకు అవసరమైన 58 శతకోటి ఘనపుటడుగుల నీరు 51 ఒప్పందానికి పూర్వమే కేటాయింపై ఉన్నదని ఆ నీటిలో ప్రాజెక్టు కట్టకోనివ్వాలని కేంద్రప్రభుత్వానికి తెలియజేసినట్లు శ్రీ అల్లూరి నేడు శాసనసభలో తెలియజేశారు.

1908 సంవత్సరకలోనే తెలంగాణా ప్రాంతాన్ని గురించి ఇరిగేషన్ కమిషన్‌వారు, వారిని పేదికలో అప్రాంతముయొక్క జీవనప్రమాణము పెరగాలంటే, నీటిపారుదలద్వారానే చేయవలసి వుంటుందని తెలియజేసినారు. ఈ విషయం గమనించి పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వంవారు గోదావరినదిమీద ఒక ప్రాజెక్టును నిర్మించదలచి, పూర్తి పరిశీలన చేయించి నారు దానిప్రకారము 'గోదావరి ఇరిగేషన్ మరియు జలవిద్యుచ్ఛక్తి పథకం' అనే దాని సమూనాను తయారుచేయడం జరిగింది. ఈప్రాజెక్టు చాలాపెద్దది కాగా, దానిలో కొంతభాగాన్ని మాత్రము 1949 ఏప్రిల్ నెలలో పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వం మంజూరు చేసినది. అలా మంజూరు అయిన పథకాన్ని బట్టి (1) కడెం రిజర్వాయర్ (2) కాల్వల సిస్టమ్ (విధానం), (3) గోదావరిమీద ఒక వాయిర్ (ఆనకట్ట), (4) పంపింగ్ స్కీమ్ పథకములు నిర్వహించడం. ఈ పథకానికి నిర్ణయించిన నీటి ఘనపరిమాణము 58 టి. యం. సి. దీనిలో 12 టి. యం. సి. ల నీటిని గోదావరి ఉపనదియగు కడెం నదినుండి తీసుకొనవలసి వున్నది మిగిలిన 41 టి. యం. సి. ల నీటిని గోదావరి నదినుండేయే తీసుకొనవలసిన అవసరమున్నది. ఈ పని 1951 సంవత్సరమునకు ముందుగానే చేపట్టబడినది. కొబట్టి, ఈ ప్రాజెక్టుకు కావలసిన 58 టి. యం. సి. ల నీరు యిదివరకే జమచేయబడినది. ఇందు చేతనే 1951 సంవత్సరంలో జరిగిన నీటిపంపిణీలో యిది ఉదాహరించబడలేదు ఈ కారణాల వలన ఘన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వారికి ప్రత్యేకంగా తెలియజేసిన దేమిటంటే, గోదావరి నదినుండి ఈ పథకానికి 1951 కి ముందే జమయిన 41 టి. యం. సి. ల నీరు పోచంపాడు ప్రాజెక్టులకు వినియోగించవలసిన అవసరమున్నదని. దీనినిబట్టి గోదావరి ఉత్తర కాల్వకు వచ్చే 58 టి. యం. సి. ల నీటిలో 12 టి. యం. సి. ల నీటిని వుంచి, మిగతా 41 టి. యం. సి. ల నీరు దక్షిణపు కాల్వలో వినియోగించుట.

"కేంద్ర జలవిద్యుత్ శాఖ చెప్పినట్లుగా పోచంపాడు ప్రాజెక్టు రివారు (నివేదిక) పైవిధముగా సవరించి పంపడమైనది.

"కేంద్ర ప్రభుత్వము యొక్క మంజూరువకు లోబడి, రాష్ట్రప్రభుత్వం ఎప్పుడైతే నేమి, రు 90 లక్షల ఖర్చులతో అంచెనాలు మంజూరు చేసి, ఒక సర్కిల్‌ను నియమించి 23-1- 1960 నుండి పనులు చురుకుగా జరుపుచున్నది.

ప్రాథమిక పనులు, అనగా క్యాంపు భవనములు, నీటి సప్లయి పనులు మొదలగునవి జరుగుచున్నవి. కౌఫర్‌డామ్ పని ప్రారంభించబడినది. 1-4-61 వ తేదీవరకు ప్రాథమిక పనులమీద ఖర్చు చేసిన మొత్తం రు 36 లక్షలు 86 వేలు. పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణమునకు గాను ఖర్చుపెట్టిన వివరాలు:

1959-60; 8 లక్షల 1 వెయ్యి, 1960-61: 20 లక్షల రూపాయలు. 1-4-61 నుండి యింతవరకు: 8 లక్షల 61 వేల రూపాయలు; ఇంతవలకు పరిశోధనవనిమిత్తం ఖర్చుచేసినది: 8 లక్షల 74 వేల రూపాయలు. మొత్తం ఖర్చు 36 లక్షల 86 వేల రూపాయలు.

"ఈ సంవత్సరం బడ్జెట్‌లో 44 లక్షలు నమోదు చేయడం జరిగింది. మూడవ ప్రణాళికలో 4 కోట్లు నమోదు చేయడం జరిగింది."

7 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ

వచ్చేఏడాది కార్యక్రమం పరిసమాప్తి: శాసనపరిషత్తులో ఉపముఖ్యమంత్రి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జులై 28.

భూవసతిలేని పేదలకు 7 లక్షల ఎకరాల పైచిలుకు ప్రభుత్వ బంజరుభూములను-దాదాపు 5 లక్షల యకరాలు ఆంధ్రలోను, 2 లక్షల ఎకరాలు తెలంగాణాలోను - ఇంతవరకు పంపిణీచేయటం జరిగిందని ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, నేటిరాత్రి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశంలో వెల్లడించారు.

గవర్నరుకు కృతజ్ఞత తెలిపేనిమిత్తం ప్రతిపాదించబడిన తీర్మానంపై నాలుగు రోజులుగా జరుగుతున్న చర్చకు సమాధానమిస్తూ శ్రీ రంగారెడ్డి పైవిధంగా చెప్పారు. ప్రభుత్వ భూమిపంపిణీ విధానంపై ప్రతిపక్షసభ్యులు చేసిన విమర్శలను ఆయన సమగ్రంగా చర్చించారు. భూమిలేని పేదలకు భూమిపంచియిచ్చే విషయంలో యింతవరకు ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్న విమర్శను ఉపముఖ్యమంత్రి ఖండించారు. సుమారు 20లక్షల ఎకరాలు ప్రభుత్వ బంజరుభూములు పంపిణీకి ఉన్నట్లు అంచనా వేయబడ్డదంటూ, యిందులో 7 లక్షల ఎకరాల పైచిలుకు యిదివరకే పంపిణీ అయిందనీ, మిగిలిన పంపిణీ వ్యవహారాన్ని గూడా త్వరగా ముగించటానికి చర్యలు తీసుకుంటున్నామనీ ఆయన తెలియజేశారు. వచ్చేసంవత్సరం యీ పని పూర్తికాగలదని ఆశిస్తున్నామన్నారు.

ప్రతిపక్ష సభ్యుల సవరణల నన్నిటినీ నిరాకరించినమీదట కృతజ్ఞతా తీర్మానాన్ని మండలి ఆమోదించింది.

సామరకోట పురపాలకసంఘం

ప్రభుత్వం రద్దుచేయటంపై శ్రీ వావిలాల విమర్శ

హైదరాబాద్, జులై 29: సామర్లకోట పురపాలకసంఘాన్ని రద్దుచేయటంలో ప్రభుత్వం అనుసరించిన సిద్ధాంతాన్ని యితరసంఘాలను గూడా ఖచ్చితంగా అన్వయింపజేసే పక్షంలో, రాష్ట్రంలోని యావత్తు పురపాలక సంఘాలు, పంచాయతీ సమితులు జిల్లా పరిషత్తులను మాత్రమే కాకుండా, మంత్రివర్గాన్నే రద్దుచేయవలసి ఉదిటుందని క్రి వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర) నేడు రాష్ట్రశాసనసభలో మాట్లాడుతూ పేర్కొన్నారు. సామర్లకోట పురపాలకసంఘం అధ్యక్షుడు (కమ్యూనిస్టు) పురపాలక సంఘం కంట్రాక్టులు యివ్వటంలో తన పార్టీ వారిని ఆక్షేపించిన కారణంగా యీ చర్యతీసుకున్నట్లు ప్రభుత్వం తెలిసినదని ఆయన చెప్పారు.

హైదరాబాద్-విజయవాడ మధ్య సరాసరి బస్సులు

తిరిగి ప్రారంభమైనట్లు ప్రకటన

హైదరాబాగు, జులై 26: కృష్ణానది వరదలు తగ్గిపోయినందువల్ల హైదరాబాదు - విజయవాడ మధ్య సరాసరి బస్సులు నేటినుంచి తిరిగి నడుస్తున్నాయి. ఈ రెండు పథాలలో మధ్య ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు మామూలుమార్గంలోనే ప్రయాణం చేస్తాయి.

విజయవాడ ద్వారా నడిచే హైదరాబాద్ - మచిలీపట్నం బస్సులను గూడా తిరిగి ప్రారంభిస్తారు. వరదల్లో రోడ్డు మునిగిపోవటంవల్ల యీ బస్సులను నిలిపివేయటం జరిగింది. గుంటూరుమీదుగా నుంచి హైదరాబాదు - ఏలూరు డీలక్స్ బస్సులు, తిరిగి యిప్పుడు పాతమార్గంలోనే నడుస్తాయి. ఈ డీలక్స్ బస్సుమామూలుగా హైదరాబాదులో ఉదయం 10-30 కు బయలుదేరి సాయంత్రం 7-10 నిమిషాలకు ఏలూరు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఇది ఏలూరులో మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి రాత్రి 9-40 కి హైదరాబాదు చేరుతుంది.

విజయవాడ - జగ్గయ్యపేట మధ్య కూడ సరాసరి బస్సులు రాకపోకలు తిరిగి ప్రారంభమైనాయి.

అమెరికా పాకిస్తాన్ అధ్యక్షుల ప్రకటన

కాశ్మీర్ ప్రస్తావించినందుకు జాతీయపక్షం ఆగ్రహం

హైదరాబాదు, జులై 24: అమెరికా పాకిస్తాన్ దేశాల అధ్యక్షులు యిచ్చిన సంయుక్త ప్రకటనలో కాశ్మీరును ప్రస్తావించినందుకు కాశ్మీరు జాతీయపక్షం నేడిక్కడ తన 'ఆగ్రహాన్ని' ప్రకటించింది.

సంయుక్త ప్రకటనలో కాశ్మీరు ప్రస్తావన తీసుకురావడం 'భారతీయ సార్వభౌమత్వాన్ని భంగపరచడమే'నని ఒక తీర్మానంలో పరిస్తూ, యింకా ఇలా అన్నారు; "అమెరికా యింకా మిలటరి పొత్తులకు ఎగబాకుతోందని మేము తెలుస్తున్నాము. అటువంటి పర్యలు అంతర్జాతీయ 'వేడిమి'ని ఎక్కువచేయడానికి తోడ్పడుతాయే గాని తక్కువ చేయలేవు."

జాతీయపక్షం ప్రధాన కార్యదర్శి ఎమ్. ఎమ్. హషీమ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ రామ్మనోహర్ లోహియా ప్రవేశపెట్టబడ్డ శ్రీమతి భాగ్యజ ఆమోదించే బలపరచబడిన ఈ తీర్మానంలో దేశ పరిమితులు సంరక్షణలో దేశ ప్రజలందరూ, ముఖ్యంగా ముస్లిములు సహకరిస్తారని హామీయిచ్చారు.

భారత్‌కు మరో లక్ష టన్నుల గోధుమ

అమెరికా పి. ఎల్. 480 చటానికి సవరణ

వాషింగ్టన్, జులై 29: నిరుడు 'మే'లో చేసుకున్న అప్పందం ఫలితంగా అమెరికా వ్యవసాయశాఖ 480 పొరచట్టాన్ని సవరించింది. ఇందువల్ల మరో లక్ష మెట్రిక్ టన్నుల అమెరికన్ గోధుమను లేదా పిండిని భారతదేశం కొనుగోలుచేసే వీలుంటుంది. వీని విలువ 6246000 డాలర్లు.

కంట్రాక్టు, బట్వాడా, పద్ధతులు ఏవీ మారవు భారతదేశం ఇదివరకు లక్షటన్నులలోను 80 వేల టన్నులు అప్పటికే కొనుగోలు చేసివున్నది.

ప్రధాని నిధినుండి 2½ లక్షలు సహాయం

6 రాష్ట్రాలకు

న్యూఢిల్లీ, జులై 28: వరద బాధితుల సహాయార్థమై వరదల వల్ల దెబ్బతిన్న 6 రాష్ట్రాలకు ప్రధాని శ్రీ నెహ్రూ తమ జాతీయ సహాయనిధి నుండి రు 2,50,000 పంపారు.

వివరాలు: మహారాష్ట్రకు-రు 75 వేలు, కేరళకు-రు 50 వేలు, ఒరిస్సాకు, రు 50 వేలు, మద్రాసుకు-రు 25 వేలు-ఆంధ్రకు-రు 25 వేలు, మైసూరుకు-రు 25 వేలు.

నాగార్జునసాగర్ క్రింద నిర్వాసితులకు ఆవాసం

10 లక్షలు కేటాయింపు: బాధ్యత కంట్రోలుబోర్డు తీసుకున్నట్లు శ్రీ అల్లూరి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జులై 29:

నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద మునిగిపోయ్యే గ్రామాల నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు గాను రు 10 లక్షల మొత్తం కేటాయించబడిందని తెల్పుతూ పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు శాసనసభకు ఒక ప్రకటన అందజేశారు.

"నాగార్జునసాగర్ క్రింద మునిగిపొయ్యే 18 గ్రామాలవారికి వేచిచోట స్వవసాయానికి భూమి యిస్తూ పునరావాసం కల్పించే ఒక పథకాన్ని ప్రభుత్వం కొన్ని ఏండ్లక్రితం నిర్ణయించింది. ఆ గ్రామాలవారికి చాలా ఏండ్లనుంచి వ్యవసాయమే జీవనాధారము. ఏండ్లు గడిచినా, యింతవరకు ఆ గ్రామాల వారి పునరావాసానికై ఏమీ చేయలేదు. నాళ్లి దేమీ తప్పలేక పోయినా వాళ్లు చాలా కష్టాలకు గురవుతున్నారు." అని శ్రీ బి. నారాయణరెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఇందుపై నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు తీసుకున్న చర్యలు, వారికి కంట్రోల్ బోర్డు కల్పించిన వసతులను వివరిస్తూ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఈ క్రింది సభకు అందచేశారు.

"నాగార్జునసాగర్ డాము నిర్మాణం వల్ల కుడివైపు 4 గ్రామాలు (గుంటూరు జిల్లా) ఎడమవైపున (నల్గొండ జిల్లా) 14 గ్రామాలు రిజర్వాయర్ క్రింద మునిగిపోతివి. నాగార్జునసాగర్‌కు కుడివైపు గ్రామాలకు చెందిన (దాదాపు) 221 కుటుంబాలు, ఎడమవైపు గ్రామాలకు చెందిన 2298 కుటుంబాలు స్వస్థానాలనుండి తొలగించబడుతవి. ఇందువల్ల నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించే బాధ్యతను (నాగార్జునసాగర్ (ప్రాజెక్టు) ప్రభుత్వం తీసుకుంది. ఇమిడికెన వ్యవసాయప్రాంతాలుకల, తగిన రిజర్వు అటవీ ప్రాంతాలను రిజర్వేషన్‌నుండి తొలగిస్తున్నారు. నిర్వాసిత కుటుంబాలకుపునరావాసంకల్పించేందుకీలా చేస్తున్నారు. (ప్రాజెక్టు రిజర్వాయర్ క్రింద మునిగిపొయ్యే గ్రామ కుటుంబాలకు, గ్రామం పొనిగిపొయ్యే దినానికి ఒక ఏడాదిముందు, కొత్తగా పంచుకోబడిన పునరావాస కేంద్రంలో నివాసాన్ని కల్పిస్తారు. ఇందుకుగాను జాగ్రత్తగా ఒక పథకాన్ని తయారుచేశారు.

"నాగారుసాగర్ కంట్రోల్ బోర్డు రూపొందించిన, ప్రభుత్వం అంగీకరించిన 'పునరావాస విధానం' ప్రకారం-కొత్త పునరావాస కేంద్రంలో స్థిరపరుపబడిన నిర్వాసిత కుటుంబాలకు క్రింది వసతులు కల్పించబడినవి."

ఇంటిస్థలానికై ప్రతి నిర్వాసిత కుటుంబానికి 10 సెంటుభూమి ఉచితంగా యివ్వబడింది. (2) తొలగించబడటానికి ముందు మూడేండ్లు వ్యవసాయంపై జీవిస్తుండిన ప్రతి కుటుంబానికి 5 ఎకరాలవరకు మెట్టభూమి ఉచితంగా గ్రాంటు చేయడమైంది. (3) స్వంత భూములున్నవారి (భూస్వాములు) విషయంలో - మునిగిపోయే గ్రామంలోను, యితరచోట్ల కలసి మొత్తం 20 ఎకరాలకు లోపు భూమి వుండేవారికి 5 ఎకరాలవరకు భూమి ఉచితంగా గ్రాంటు చేయబడుతుంది. అయితే కొత్త సెంటర్‌లో గ్రాంటుచేసే భూమితో సహా ఇతర చోట్ల వున్న మెటభూమి 10 ఎకరాలకు మించవాడు, ఇతరచోట్ల వున్న మొత్తం భూమి 10 ఎకరాలకు లోపుగా వున్నవారికి, 10 ఎకరాలకు తక్కువ పడే భూమిని ఉచితంగా గ్రాంటు చేస్తారు. అయితే ఈ గ్రాంటు 5 ఎకరాలకు మించదు.

"పైన చెప్పినట్లు ఉచితంగా గ్రాంటుచేసే మెటభూమికాక, గతి మూడేండ్లుగా వ్యవసాయంపై జీవిస్తుండిన ప్రతి కుటుంబానికి, ప్రతి భూస్వామికి - మార్కెట్ ధరప్రకారం డబ్బు చెల్లింపుపై యింకాఎక్కువ భూమిని దాఖలు పరుచవచ్చు. అయితే కొత్త గ్రామంలో ఇలాంటి కుటుంబం భూమి 20 ఎకరాలకు మించరాదు.

మార్కెట్ ధరప్రకారం ధర చెల్లించిన కుటుంబాలకు భూమిని దఖలు పరచడంలో భూమిలేని కుటుంబాలకు ప్రాధాన్యతి యివ్వబడుతుంది. తిరువాకొద్ది భూమి వున్నవారికి, ఆ తరువాత ఎక్కువ భూమి వున్నవారికి ప్రాధాన్యతి యివ్వబడుతుంది."

నదీజలాల పంపిణీలో అన్యాయం జరగనివ్వం

51 ఒప్పందం తిరుగతోడేసూచనలు లేవని శాసనసభకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, జులై 29:

నదీ జలాల పంపిణీ విషయంలో ఆంధ్రకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ఐదురోజుల చర్చకు నేడు సమాధానమిస్తూ చెప్పారు.

(ఈ ప్రసంగంలో కొంత నిన్ననే ప్రచురించాము —సం)

నదీజలాల సమస్య గురించి మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు 1951 ఒప్పందాన్ని మార్చాలని కోరుతున్నాయి కనుక కేంద్ర ప్రభుత్వం గుల్జారీలాల్ నందాను వేసిందని కొందరు సభ్యులు ఆరోపించారు. గుల్జారీ కమిషనేను 1951 ఒప్పందాన్ని మించి ఆదనముగా ఏమైనా పీట్లు ఉన్నవేమో చూడటానికి వారిని (గుల్జారీ సంఘాన్ని) వేసినట్లు కేంద్ర ప్రభుత్వంవారు చెప్పారు. ఈ ఒప్పందాన్ని తిరుగతోడడానికి నియమిస్తున్నట్లు చెప్పలేదు (శ్రీవావిలాల అది పరికొదన్నట్లు తిలకొయ ఊపారు) నే చెప్పినది పరికొదన్నట్లు శ్రీ వావిలాల తిలకొయ ఊపుతున్నారు. మన కంతా చుట్టూ శత్రువులున్నారనీ, ఈ సమస్యలు ఎల్లా పరిష్కారం చేసుకోవడం అని పాపం ఆయన బాధపడుతున్నారు. స్వతంత్ర సమపార్టవలో చక్కని వైర్యస్థయిర్యాలు చూపిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారేమనకు పిడబ్ల్యుడి మంత్రిగా ఉండి ఈ సమస్య చర్చకు వచ్చినప్పుడు ధీరుడుగా వీరుడుగా పని చేస్తున్నారు. వారంత ధైర్యస్థైర్యాలను ప్రదర్శించక పోతే, ఈ సమస్య ఇంతమారం వచ్చేది కాదు. ఆంధ్రరాష్ట్రానికి వివిధమైన అన్యాయం జరగకుండా ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా కృషిచేస్తున్నదని నేను మాట ఇస్తున్నాను.

పోచంపాడు, శ్రీశైలం

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు సందర్భంలో మనం ప్రాథమిక కార్యాలను నిర్వర్తిస్తున్నాం. కేంద్రం వీటికి మనకు ఇంకా అనుమతించ లేదనేభాగ పడుతున్నాం. పోచంపాడు తెలంగాణా అంతకు ప్రాణ ప్రదమైనది. కరువు కాటకాలకు అలవాల మయ్యే వెనుకబడిన ప్రాంతాలకది ఆశాజ్యోతి. దీనికి వందకోట్లు అవుతందనుకోడం సరికాదు. పదిహేను పదహారు కోట్లకు మించికాగు. ఈ ప్రాజెక్టు అసలు ఏ నాడో మంజూరుకావలసిఉన్నది. గోదావరిఉత్తరకాల్వ ప్రాజెక్టు అనేపేరుతో కొంత నిర్మాణం జరిగినది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పాత కాగితాలన్నీ తీసి పూర్వం ఇచ్చిన అనుమతి పంపించమని ప్రణాళిక సంఘంవారు కోరారు. వాటిని వారికి పంపించాము. కేంద్ర ప్రభుత్వము ప్రణాళిక సంఘము కేంద్ర జలవిద్యుత్సంఘాలతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతి ఇస్తారనడానికి మాకు ఎట్టి సంకేతం లేదు."

శ్రీశైలం ప్రాజెక్టువల్ల మూడు వాలుగల లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని మనం ఉత్పత్తి చేసుకోగలం. విద్యుచ్ఛక్తికి ఉపయోగపడిన ప్రతి నీటిబొట్టు నాగార్జునసాగర్ లోకి చేరి వ్యవసాయానికి ఉపయోగపడుతుంది. కోయినా ప్రాజెక్టు మాదిరిగా అరేబియా సముద్రంలోపడటంలా జరిగినట్టు కాకపోవటం కార్యక్రమం ఏమీకాదు. ఇక్కడేర్పడే సాగరలోంచి ఆవిరైపోయే నీరు మనవాటాకే రాసుకుంటామని చెప్పాము. నాగార్జునసాగర్‌లో ఈ ఏడే కొంతనీరు నిల్వచేయటానికి వీలుగా ఆనకట్టపైకి వస్తుంది. అది వచ్చేవిడమరీ పెద్దనిర్మాణం కాగలదు, అప్పుడు శ్రీశైలం దగ్గిర నీరు పైకి ఎగజిమ్ముతుంది. మనకు ప్రజాదులు వేయడం కష్టమవుతుంది. ఈ సంగతులు మేము ప్రణాళికా సంఘ సభ్యులకు చెప్పినప్పుడు సాంకేతిక ప్రవీణులే ఆ మాట చెబితే ఈప్రాజెక్టు మంజూరు వెంటనే అనుమతిస్తామని వారు అన్నారు. తుంగభద్ర, మచ్‌ఖండ్ విద్యుత్తు తయారీ పథకాలు ఇతరాష్ట్రాలలో ఉన్నవి పూర్తిగా ఆంధ్ర రాష్ట్రంలో ఎద్యుత్పత్తి స్థానం ఉండేలా శ్రీశైలం ప్రాజెక్టుకూడా త్వరలో అమోదిస్తుందని ఆశిస్తున్నాము.

నీ లేరు

మచుఖండ్‌ను గురించి బరిస్సాతో ఉన్న చిన్న తగాదా మొన్న బరిస్సా ముఖ్యమంత్రి వచ్చినప్పుడు పరిష్కారము చేసుకున్నాం. వంశధార ప్రాజెక్టు విషయంలో నీరడివద్దనే బరాజ్ కట్టుకోడానికి ఎట్టి అభ్యంతరం ఉండదు. నీలేరు ప్రాజెక్టు విషయంలో గుంటూరు వగ్గర కడితే ఎక్కువ లాభం వుంటుందని మనం చెబుతున్నాం. బలిమెల వగ్గర అయితే బాగుంటుందని బరిస్సావాగు అంటున్నారు. ఆగస్టు ఆఖరులోగా సాంకేతిక నిపుణులు పరిశీలన చేస్తారు. సెప్టెంబరీలో మేము బరిస్సా వెళ్ళి వారితో ఒక నిర్ణయం చేసుకోగలం. ఈ సమస్య తృప్తికరంగా పరిష్కారం కాగలదు. ఎటువంటి ఇబ్బంది ఉండదు.

తుంగభద్ర

తుంగభద్ర ప్రాజెక్టు విషయంలో హెడ్‌వర్క్స్ మనకు లేకుండా మైసూరుకు వెళ్లిపోయింది. వాస్తవంగా ఈ ప్రాజెక్టుక్రింద ఎక్కువ లాభం పొందేది రాయలసీమ ప్రాంతంలోనే. ఇక రాజోలిబండిక్రింద మనకే ఎక్కువ లాభించినా హెడ్ వర్క్స్ మనకివ్వాలని మనం కోరినా, నాలుగైదు ఊళ్లవాళ్ల క్రింద ఉన్నాయనే ఉద్దేశ్యంతో మైసూరువారు అందుకు అంగీకారం తెలపలేదు. అంతర్రాష్ట్రీయ మినటువంటి సమస్యలు ఒక్క కృష్ణా, గోదావరి నదీజలాల విషయంలోనే గాక, ఇతర వ్యవహారాలను కూడా జాగ్రత్తగా సర్దుబాటు చేసుకోడానికి యత్నించాలి."

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఉన్న చట్టాలను క్రోడీకరించి సమన్వయంచేసి పరిపాలనను ఏకీకృతంగా చేయటానికి శాసనసభలో మన కార్యక్రమం సులభంగా జరగటానికి రాష్ట్రంలో న్యాయవిచారణ సంఘం (లా కమిషన్) ఒకదానిని స్థాపించాము. దానికి ఒకటవతేదీన గవర్నరు ప్రారంభోత్సవంచేస్తున్నారు.

కృష్ణా వరదలు

కృష్ణ వరదలవల్ల దివిసీమలోనూ, ఇబ్రహీంపట్నం సమీపంలోనూ కొంత నష్టం జరిగింది. గోదావరికూడా అప్పుడప్పుడు పొంగుతూ నేడుంది. అయితే వరదనిరోధక పథకాలు తయారవుతున్నవి. ఈ పథకాలు అమలు పరిగి వస్తుండు ఉపనదులపైకూడా మనం ఆనకట్టలు కట్టుకున్నప్పుడు వరద బాధ తొలగిపోతుంది.

కరవు కాటకాలు

చాలా కాలంగా రాయలసీమ కరువు కాటకాలకు ఆలవాలంగా ఉంది. గత ఏడాది అక్కడ కోటి రూపాయల పైగా ఖర్చు చేశాము.

గత 50 ఏళ్లలో 100 కోట్ల లోగా కరువు నివారణకు వ్యయమై ఉంటుంది. ఈ కరవు నివారణకు శాశ్వత నివారణోపాయాలను అన్వేషించి కేంద్రానికి కొన్ని ప్రణాళికలు అమలు చేస్తామని చెప్పాము. వారు వివరాలను గురించి అడిగారు. ఈ సందర్భంలో శాసన సభ్యులకుకూడా మేము సూచనలు అడుగబోతున్నాం.

పరిశ్రమలు

పారిశ్రామికంగా ఆంధ్ర చాలా వెనుకబడి ఉన్నదని కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని కొందరు సభ్యులు ఆరోపించారు. సాధ్యమైనన్ని పరిశ్రమలు నెలకొల్పించటానికి యత్నం చేస్తున్నాము. రసాయనిక ఔషధాల కర్మాగారం ఏర్పాటు కాబోతోంది. భారీవిద్యుత్ పరికరాల కర్మాగారం లాంటిదే ఇక్కడే ఏర్పాటవుతుందని నా విశ్వాసం రెండు ఎగవుల ఫ్యాక్టరీలు ఏర్పాటుచేసుకుంటున్నాము. కుటుంబయంత్రాలు, పరికరాల పరిశ్రమ ఏర్పాటుకాబోతోంది తొమ్మిది పదిమంది దారిమిల్లు వస్తున్నాయి. బోధలో కాగితం ఫ్యాక్టరీ వస్తుంది. కొత్తగూడెంలో లక్షటన్నుల దుక్కఇనుము ఉత్పత్తికి అనువైన వాతావరణమున్నదని దెంపడప్పుగులో ఇక్కడి నుంచి ఖనిజాలు తీసుకుని వెళ్ళి పరిశోధించినవారు అభిప్రాయ పడుతున్నారు. ఇది నినదానికి సంతోషిస్తున్నాము. కుటీరపరిశ్రమల స్థాపనకు కూడా యత్నం చేస్తున్నాం.

"ప్రణాళికలో మనకువచ్చిన వాటా రావడానికి యత్నం చేశాం. మూడు వందల ఐదు కోట్ల ప్రణాళిక లోనుగల తొంబైకోట్లు సేకరించాం. ద్వితీయప్రణాళికలో నూటయాభైకోట్ల ఖర్చుచేయాల్సిఉండగా 158 కోట్లు ఖర్చు చేయగలిగాం. ఇటువంటిరాష్ట్రాలు తండ్రో మూడో మాత్రమే. నాగార్జునసాగర్ డు ఇందులో 50 కోట్లు ఖర్చించవలసివస్తోంది తుంగభద్ర ఎగువకాల్వ, పోచంపాడు వంశధార నిర్మాణం చేసుకోబోతున్నాము. తొమ్మిది వందల గ్రామాలకు అధనంగా విద్యుచ్ఛక్తి ఇవ్వబోతున్నాం. ఇందుకు అదనముగా పన్నులు వేసుకోవాలి. తృతీయ ప్రణాళిక జయప్రదం అవడానికి కేంద్రప్రభుత్వం సహాయ పడుతుందనడానికి నాకు ఎట్టి సందేహం లేదు.



పార్టీ ప్రతిపక్షలకన్నా సంస్థ ఆశయాలే ప్రధానం

నెహ్రూ హెచ్చరిక: ఎన్నికలు లక్ష్యాన్ని చేరుకొనే సాధనంగామాత్రమే ఎంచాలని విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) బెంగుళూరు, జూలై 28:

ఎన్నికలు ఒకలక్ష్యాన్ని చేరుకొనేందుకు సాధనాలుగా పరిగణించాలేకాని, వాటినే లక్ష్యంగా రూపొందించుకొనకూడదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ మైసూరు కాంగ్రెసు శాసనసభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తూ తెలియజేశారు.

కాంగ్రెసు సంస్థకు సంబంధించినంతవరకు సూత్రాలను పడలించిపెడుతూ వుండదని, అందువల్లనే ఒరిస్సాలో ఎంత తీవ్రమయిన ప్రతిపక్షమున్నప్పటికీ కాంగ్రెసు నెగ్గుకురాగలిగిందని శ్రీ నెహ్రూ వివరించారు.

స్వతంత్రపార్టీ మృతపార్టీ

కాంగ్రెసువారు ఎన్నికలను సేలికగా తీసికొనియ్యి కూడదని ఎందువలనంటే దేశంలో గట్టి ప్రతిపక్షమేదీ లేదన్నారు. స్వతంత్రపార్టీ దేశంలో యింకా వున్నదనే భావన తెవకు కలగడంలేదన్నారు.

"ఆ పార్టీకి జీవంలేదు. ఆ పార్టీ ప్రచరించే ఆశయాలు ఈ దేశంలో నే కాదు, ప్రపంచంలోని వివిధ దేశాలలో కూడా ఏనాడో నిరణించాయి. వెలుగును చీకటిమయం చేయడానికి ఆ పార్టీ ఆశయాలు బాగా పనికొస్తాయి. ఆ పార్టీ సిద్ధాంతమేమిటో స్పష్టంగా తెలియదు. పార్టీలో అనేక కంగాలు వినపడతాయి. అయితే చీకటినుటుకు నిజం. ఆ పార్టీ 'నిత్య అభివృద్ధి నిరోధకత్వానికి' నిలుస్తుంది."

ప్రజాసోషలిస్టు పార్టీని పేర్కొంటూ, ఆ పార్టీకి తప్పడు మార్గాలలో ఆలోచించడానికి సంచరించడానికితగిన శక్తియుక్తులున్నాయని, అదొక క్రమానుసారం మాయమవుతున్న పార్టీయని శ్రీ నెహ్రూ అన్నారు.

పార్టీలు ప్రతిపక్షాన్ని సృష్టించలేవు

ఈ దేశంలో పార్టీలు ప్రబలమయిన ప్రతిపక్షాలను సృష్టించలేవని, సమస్యలు సృష్టించగలవని చెప్పారు. ఎన్నికలను నిర్మాణాత్మకమయిన పద్ధతిలో ఎదుర్కోవాలని, అంతేకాని మూర పద్ధతిమీద పాలూవ కూడదని శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగ్రెసువారులు సంస్థ లక్ష్యాలను ప్రజలముందువుంచి ఎన్నికలలో పాల్గొనాలని, వ్యక్తిగత పరువు ప్రతిష్ఠలమీద ఆధారపడకూడదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు. అందువలన అభ్యర్థుల నియామకంలో నాయకులు మెలకువతో వ్యవహరించాలని చెప్పారు.

"ఓట్లు సంస్థకు కాని వ్యక్తులకు కాదు"

సంస్థయొక్క ఆశయాదర్శాలకు మాత్రమే ఓట్లు వేయించాలి కాని నిలుచున్న అభ్యర్థులకు కాదని, కాంగ్రెసు చారిత్రాత్మక సంస్థలో అటువంటి వ్యక్తిగత ప్రతిష్ఠలకు తావు లేదని చెప్పారు. కాంగ్రెసు సాధించిన పంచవర్ష ప్రణాళికలే సంస్థ ప్రతిష్ఠకు తార్కాణమన్నారు.

త్వరలో ఢిల్లీలో రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరుగబోతున్నదని, అందులో మత భాషా తత్వాల నెగుర్కొనేందుకు తగిన చర్యలు రూపొందించబడుతాయని శ్రీ నెహ్రూ చెప్పారు. మత తత్వాన్ని అంతం చేయుటకు ఒక శాసనం తయారు చేయబడుతుందని తెలియజేశారు. కాంగ్రెసువారులు, సృజనాత్మకదృష్టిలో ఆలోచించాలని, చెబుతూ మైసూరులో అన్ని అవకాశాలు వుండటం సంతోషకరమే కాని వాటిని సరియైనమార్గంలో వినియోగించుకోలేక పోతున్నందుకు శ్రీ నెహ్రూ తమ విచారాన్ని వెలిబుచ్చారు.

అధికాహారోత్పత్తిలో అగ్రగాములు

హిమాచల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు రాష్ట్రపతి కలశం

న్యూఢిల్లీ, జూలై 26: 1959-60 వ సంవత్సరంలో భారీగ రాచి పంటల అధికాహారోత్పత్తిలో అగ్రగణ్యులుగా నిలచి హిమాచల్ ప్రదేశ్ మధ్యప్రదేశ్ రాష్ట్రాలు 'రాష్ట్రపతి కలశాన్ని' గెలుచుకున్నాయి.

హిమాచల్ ప్రదేశ్ భారీగ ఉత్పత్తి ఉద్యమంలో పాల్గొని 30 శాతంవరకు ఉత్పత్తిని పెంచి అన్ని రాష్ట్రాలకంటె ముందు నిలచినది. రాచి ఉద్యమంలో మధ్యప్రదేశ్ ఒక శాతంవరకు ఉత్పత్తిని పెంచి ఉన్నతిస్థానాన్ని ఆక్రమించింది. ఈ రెండు ప్రాంతాలకు రు 50, వేలను పారితోషికంగా బహూకరిస్తారు.

దేశీయ వస్తువులు కొనడమే కేంద్రప్రభుత్వ విధానం

అదనుచూచి అధికధరలు చెప్పటం అన్యాయమని గోపాలరెడ్డి హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 26. స్టోర్సు కొనుగోలు విషయంలో వీలైనంతవరకూ దేశీయ వస్తువులను క్రయం చేయటం, గత్యంతరంలేని పరిస్థితులలో మాత్రమే దిగుమతులకు పూనుకోవటం ప్రభుత్వ విధానమని కేంద్ర గృహ నిర్మాణాల శాఖ మంత్రి శ్రీ వి. గోపాలరెడ్డి నేడు కేంద్ర కొనుగోలు సలహాసంఘ తొమ్మిదవ సమావేశాన్ని ప్రారంభిస్తూ వెల్లడించారు.

దేశంలో ఉత్పాదకశక్తి తక్కువగా ఉన్న వస్తువుల విషయంలో ఉత్పత్తిదారులు ఎక్కువ ధరలు వసూలు చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందని మంత్రి అన్నారు.

ఈ వస్తువులలో కొన్ని పూర్తిగా దేశంలోనే మరికొన్నిటిని విదేశాలనుండి దిగుమతి అయ్యే ముడిపదార్థాలతో నూ తయారు చేస్తున్నారనీ, దిగుమతిదారులు కూడ విపరీతమైన ధరలు చెప్తున్నారనీ ఆయన అన్నారు.

ఈ పరిస్థితిలో కేంద్ర కొనుగోలు సంస్థ తగుశ్రద్ధ తీసుకొని దేశీయ పరిశ్రమలు విపరీతంగా అన్యాయంగా లాభార్జన చేయకుండా చూడాలని మంత్రి అన్నారు.

తృతీయ ప్రణాళికలో 10200 కోట్ల రూపాయలు పెట్టుబడులకు కేటాయించారనీ ఇందులో చాలభాగం భవన నిర్మాణాదులకు వ్యయమౌతుందనీ అంగువలన దేశీయ పరిశ్రమలు ఇందుకు కావలసిన సామగ్రిని న్యాయమైన ధరలకు అందుబాటు చేయాలనీ మంత్రి అన్నారు.

న్యూస్‌ప్రింట్ దిగుమతి

వార్తా పత్రికలకు కొత్త సదుపాయం

న్యూఢిల్లీ, జులై 26: పత్రికా ప్రచురణ సంస్థలు న్యూస్‌ప్రింట్ దిగుమతికి (రూపాయి ఖాతాదేశాలు) తమ పద్దుగల లైసెన్సులతో అమెరికా, కెనడాలనుంచి కూడా దిగుమతి చేసుకోవడానికి అనుమతించాలని భారతప్రభుత్వము నిశ్చయించింది. అయితే లైసెన్సులో పుటపరించిన దానిలో సగం విలువవరకు మాత్రమే దిగుమతి చేసుకోవచ్చు.

ఈ విషయం దిగుమతుల వాణిజ్యవిధి నిర్బంధాల బహిరంగ ప్రకటనలో వెల్లడయింది.

అమెరికానుంచి దిగుమతి చేసుకునేందుకు స్వేచ్ఛగా లభించే విదేశీద్రవ్యం వినియోగించుకోవచ్చు. కెనడానుంచి దిగుమతి చేసుకోవాలంటే కొలంబో పథకంప్రకారం జరగాలి. కెనడానుంచి దిగుమతులకుగాను లైసెన్సులు పత్రికా సంస్థలకు లేదా ప్రభుత్వ వాణిజ్యసంస్థకు సి. ఐ. యఫ్. ప్రాతిపదికపై ఇస్తారు. రవాణా, ఇన్సూరెన్సు ఛార్జీల నిమిత్తం లైసెన్సు విలువలో 15 శాతం చెల్లించాల్సి వుంటుంది. సానుకంగా అయ్యే ఖర్చులుకూడా దిగుమతిదారే భరించాలి.

అమెరికా, కెనడాలనుంచి న్యూస్‌ప్రింట్ దిగుమతి చేసుకొనదలచినవారు తమ లైసెన్సులను దిగుమతి ఎగుమతుల చీఫ్ కంట్రోలరుకు అందజేయాలి. అప్పుడు సవరణలు చేయడంగాని క్రొత్తలైసెన్సు నివ్వడంగాని చేస్తారు.

అమెరికా ఋణం

వాషింగ్టన్, జులై 26: న్యూఢిల్లీలోని ఒబరాయ్ ఇంటర్ కాంటినెంటల్ హోటల్ నిర్మాణం పూర్తవడానికి 2.3 మిలియన్ డాలర్ల ఋణాన్ని మంజూరు చేయడానికి అమెరికన్ ఎగుమతి దిగుమతి బ్యాంకు నేడు అనుమతించింది

ఈ ఋణాన్ని రెండు విధాలుగా మంజూరు చేస్తారు. రు. 66,00,000 వరకు విదేశీ కరెన్సీలో యిచ్చి, తక్కిన డాలర్ల రూపంలో యిస్తారు.



గొప్ప పనితనము... సరిక్రొత్త స్టైలు... నేషనల్ ఎక్కో మోడలు ఎ-744



నేషనల్-ఎక్కోవారి నవనైన మోడలు ఎ-744 రేడియోను మీరు మెచ్చుకొంటారు. దాని మేటియైన డిజైను పనితనము మరియు ఫినిషింగ్ వలన అది చూడ సొంపుగా ఉంటుంది మరియు వినుటకు యింపుగా ఉంటుంది. దాని మీద ప్రోగ్రాములు ఎంతో స్పష్టముగా కూడా ఉంటాయి.

మీ దగ్గరలోనున్న ఏ నేషనల్ ఎక్కో వ్యాపారినైనా దానిని ఉచితముగా చూడమని వినండి.

అధికారము పొందిన నేషనల్ ఎక్కో డీలరుల వద్దనే కొనండి

మోడలు ఎ-744: సొగసైన క్యాబినెట్‌గల ఎసి రేడియో. 4 బ్యాండులు. 9 విదములుగా పనిచేసే 6 'నోవల్' వాల్వులు. పియానో-కీ బ్యాండ్ సెలెక్షన్; టోన్ కరెక్టరు ప్రత్యేకమైన ఏర్పాటు. ఒక సంవత్సరము గ్యారంటీ.

రు. 481·40 ఎక్సైజ్ డ్యూటీతో సహా; వన్నులు అదనము

ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి

—అవి 'మాస్టర్‌పీస్' చేయబడినవి

జెవరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - మద్రాసు బెంగుళూరు
ఢిల్లీ - సికింద్రాబాదు

IWT-GRA-231

మీ యింట్లో నొప్పి అనే మాట లేకుండా చేయుటకు

సారిడన్ వాడండి



మీ కుటుంబములోనివారు ఎవరైనా తలనొప్పి, ఒళ్ళనొప్పి, పంటినొప్పి జ్వరముగా ఉంటుల, హామూడు అస్వస్థతను మొదలగు వాటితో బాధపడుతూ ఉంటే వారికి సారిడన్ యివ్వండి. దానితో వారికి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా స్వస్థత కలుగుతుంది. సారిడన్ పీడదేరుస్తుంది మరియు నవోత్సాహమును కూడ చేకూరుస్తుంది! ఒక సారిడన్ బిళ్ళ పెద్దవారికి పూర్తి మోతాదు. పిల్లలకు శ్రీ నుండి శ్రీ బిళ్ళ చాలును.

Saridon

ఒకే బిళ్ళ చాలును

'రోష్' తయారు ఏకైక రిప్రిజెంటేటివ్: వాల్టాస్ లిమిటెడ్

IWT. VT 2037.

అందముగా ఆకర్షణమైన దుస్తులు

మఫత్‌లాల్ గ్రూప్ ప్రింటెడ్ పాప్లిన్స్

న్యూ షరాక్ (షరాక్), అహమ్మదాబాద్. న్యూ షరాక్, నడియాడ్. స్టాండర్డ్, బొంబాయి. స్టాండర్డ్ (న్యూ వైనా), బొంబాయి. స్టాండర్డ్, దివాన్. సనూన్, బొంబాయి. సనూన్ (న్యూ యూనియన్), బొంబాయి. నూరత్ కాటన్, నూరత్. మఫతలాల్ పైన్, నవసారి. గగల్‌భాయ్ జూట్, కలకత్తా. ఇండియన్ డైస్టఫ్, బొంబాయి.

MP 45

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7 Thambuchetty Street., Madras-1. Editor S Sambhu Prasad. Phone: Madras 2544 &21747., Hyderabad 5703.

పడుపువృత్తి నరికట్టే చట్టం రాజ్యాంగ విరుద్ధమట

అలహాబాదు హైకోర్టులో వ్యభిచారిణుల దావా: తమది వంశానుగత వ్యాపారమని వాదం

అలహాబాద్, జులై 28: వ్యభిచార నిరోధక చట్టం చెల్లదని పేర్కొంటూ మొరాదాబాద్ వాస్తవ్యులైన అరవజనుమందివ్యభిచారిణులు అలహాబాద్ హైకోర్టులో నేడు రిట్ దరఖాస్తులు దాఖలు చేశారు.

న్యాయమూర్తి శ్రీ వర్మా, ఈ దరఖాస్తులను అనుమతిస్తూ రాష్ట్రప్రభుత్వానికి నోటీసులు జారీ చేశారు. ఈ చట్టంలోని 20 వ నిబంధన ననుసరించి మొరాదాబాద్ మేజస్ట్రేటు న్యాయస్థానంలో యీ దరఖాస్తు దారులపై విచారణలో ఉన్న అభియోగాలను తాత్కాలికంగా నిలిపివేయవలసినదిగా కూడా న్యాయమూర్తి ఉత్తరువు చేశారు.

వ్యభిచారవృత్తి తమ వంశపారంపర్యంగా వస్తున్న వ్యాపారమనీ, తాము ఉంటున్న ఇల్లు ఖాళీ చేయవలసినదిగా సిటీమేజస్ట్రేటు జూన్ 6 న నోటీసులు జారీచేసివున్నారనీ వీరి దరఖాస్తుల్లో మనవి చేసుకున్నారు.

చట్టంలోని నిబంధనలను తమకు అమలు జరుపకుండా రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించవలసినదిగా కోరుతూ ఒక వ్యభిచారిణిని తన అజమాయిషీ ప్రాంతంనుంచి తొలగించటానికి మేజస్ట్రేటుకు నిరాఘాటమైన అధికారం యిస్తున్నందువల్ల వ్యభిచార నిరోధక చట్టంలోని 20 వ సెక్షను రాజ్యాంగ విరుద్ధమని దరఖాస్తుదారులు వాదించారు. పైగా ఈ సెక్షను, రాజ్యాంగంలోని 19 (1) వ అధికరణం క్రింద హామీ యివ్వబడిన తమ హక్కులకు కూడా ప్రతిబంధకమని వీరు తెలియజేశారు.

ఫిల్టర్ సిగరెట్లు అన్నింటిలోనికి సిమ్లా బహుళ ప్రజాదరణ పొందిన కారణం



అతి చక్కగా వడునుచేయబడిన నాణ్యమైన పొగాకు, అతి సున్నితమైన ఫిల్టర్. ఇవే ఫిల్టర్‌తో తాజాగావుండే సిమ్లా సిగరెట్లు అచ్చమైన పొగాకు రుచి నివ్వడానికి కారణం-సిమ్లా త్రాగండి. ఇతర ఫిల్టర్ సిగరెట్ల కంటె చాలా ఎక్కువగా సిమ్లా సిగరెట్లనే ఎక్కువమంది ఎందుకు త్రాగుతున్నారో మీకే అవగతమౌతుంది.